# కర్నూలులో నూతన సందడి

మిగతా 2లో...

మనం కర్నూలు
సోమవారం | 01 | జనవరి | 2018 | పేజీలు : 16




2017ను కాలగర్భంలో కలిపేస్తూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలు కుతూ కేరింతలతో స్వీట్లు పంచు కుంటూ.. అరమోడ్పు కన్నులతో గ్లాసులు కలుపు కుంటూ, పరస్పరం హ్యాపీ న్యూ ఇయర్ చెప్పకుంటూ యువతీ యువకులు, ఆపై వయసువారు అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఉల్లాసంలో, ఉత్సాహంలో తేలి యాడారు. ఇళ్లల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో, రోడ్లపైన, వీధుల్లోనూ నూతనోత్తేజంతో అంబరాన్ని తాకేలా ఉద్వేగభరితంగా చిందులేశారు. పాటల తో, డ్యాన్సులతో, మైమరచి పోయారు. పల్లెల్లో, పట్నాల్లో, నగరాల్లో, పాతకు పాతరగా, కొత్తకు జాతరగా సాక్షాత్కరించిన సన్నివేశమిది. మరోవంక.. ఇవేవీ పట్టనట్టు రోజువా రీగా ఉండే రేపటి గురించిన చింతతో బడుగు జీవుల ఆవాసాలు పొద్దుగూకిన కొద్దిసేపటికే చలిపులి బారిన పడకుండా ముడుచుకుపోయి నిశ్శబ్దంగా నిద్రలోకి జారుకున్నాయి. రెండు విభిన్న దృశ్యాలను అర్ధరాత్రి ఆవిష్కరించే కొత్త సంవత్స రం 2018 ఈ సారైనా అందరినీ సంతోష పరిచి, ఆనందాన్ని పంచాలని ఆశిద్దాం..!

# నక్కలదిన్నెలో ఉద్రిక్తత

కర్నూలు, డిసెంబర్ 31, మనంన్యూస్ : దేశం ఒక్క పక్క శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా.. పల్లెలు మాత్రం ఇంకా ఆచారాలు, కట్టుబాట్ల పేర్లతో అంధకారంలో మగ్గిపోతున్నాయి. వాటి పేరు చెప్పి మనుషులు వర్గాలుగా చీలిపోయివైషమ్యాలు పెంచుకుంటున్నారు. మరణించిన వ్యక్తికి గుంత తీయడానికి దళితులు

- చావు గుంత తీయడానికి ముందుకు రాని దళితులు
- ఆగ్రహించిన అగ్రవర్ణాలు
- దళితుల ఇళ్లకు వెళ్లే తాగునీటి పైపులైన్ ధ్వంసం
- దళితులకు సరుకులు అమ్మరాదని కట్టడి
- పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయితీ





మిగతా 2లో...

# సంక్షేమ కార్యక్రమాలకు రూ.60వేల కోట్లు ఖర్చు

- రూ.24వేల కోట్లతో రైతుల రుణమాఫీ
- రూ.11వేల కోట్ల పెట్టుబడి నిధి మాఫీ చేశాం
- రూ.5,700కోట్లతో పెన్షన్లు ఇస్తున్నాం
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి కాలువ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాలువ

కర్నూలు బ్యూరో, డిసెంబర్ 31, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రూ. 60వేల కోట్లతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టం జరిగిందని మంత్రి కాలువ శ్రీనివా సులు అన్నారు. ఆదివారం జిల్లా అధికారులతో కలెక్టరే ట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి మంత్రి కాల్వతో పాటు రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, కలెక్టర్ సత్య నారాయణ, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, మణి గాంధీ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జేసీ ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా అమలుచే స్తోందన్నారు. ఇందుకోసం రూ.60వేల కోట్ల ఖర్చుపెట్టిందన్నారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి రూ.24వేల కోట్లు, డ్వాక్రా మహిళలకు రూ.11వేల కోట్లు, పింఛన్లకు రూ.5,700కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. జిల్లాలో గత నాలుగు విడతల్లో జరిగిన జన్మభూమిలో దాదాపు 3.05లక్షల అర్జీలలో 1.76లక్షల అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. మీ కోసం ఇతర మార్గాల ద్వారా స్వీకరించిన అర్జీలలో 84శాతం పరిష్కరించామన్నారు. నియోజవర్గానికి రెండువేల పింఛన్లు కేటాయించామన్నారు. నోడల్ అధికారికి

మిగతా 2లో...

# కర్నూలులో నూతన సందడి

కర్నూలు, (కార్పొరేషన్), డిసెంబర్ 31, మనం న్యూస్ : పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు నగరం అంతా సందడి సందడిగా మారింది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత నూతన సంవత్సర ప్రారంభానికి ఉదయం నుండి ప్రజలు నూతన వస్త్రాలు, కేక్ లు మొదలగు వాటిని కొనుగోలు చేసేందుకు షాపుల వద్ద సందడి సందడిగా మారింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పుష్పగుచ్చాలు, కేక్‌లు తదితర సామాగ్రి విక్రయించే దుకాణాలు వేలకు వేలు నెలకొన్నాయి. సంపన్న వర్గాలు మాత్రమే కేక్ లు కట్ చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికే సంస్కృతి చిన్నా చితక కుటుంబాల వరకు ఈ కార్యక్రమాన్ని చేసుకోవడం ఆచారంగా మారుతుంది. నగరంలోని పలు కూడళ్లో పుష్పగుచ్చాల దుకాణాలు, వందల సంఖ్యలో బేకరిలో వెలిసి నగరమంతా ట్రాఫిక్ మయంగా మారింది. ఒక్కరోజులోనే వేలల్లో కేకులు విక్రయించడం జరిగింది.

**పూలకు పెరిగిన డిమాండ్ :**

అధికారులకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పుష్పగుచ్చాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. మార్కెట్ లో మామూలుగా దొరికే పుష్పగుచ్చాల ధరల కన్నా నూతన సంవత్సర ఆరంభానికి తయారు చేసే పుష్పగుచ్చాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బెంగులూరు, హైదరాబాద్ ల నుండి తెప్పించే ప్రత్యేక పుష్ప గుచ్చాలు మరింత ధర పలుకుతున్నాయి. వీటిని తయారు చేసేందుకు రూ.500 ల నుండి రూ.1000 ల వరకు ఖర్చు రాగా వీటిని మార్కెట్ లో ఈరోజు మాత్రమే రూ.1500 ల నుండి రూ.2000 లకు పైగానే ధర పలకడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇంతటి ధర పలికిన ప్పటికి పుష్పగుచ్చాలను కొనేందుకు ప్రజలు క్యూలు కట్టి కొనుగోలు చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

**ఆకాశాన్ని అంటిన ఆపిల్ ధర :**

మామూలు రోజుల్లో వందకు 6, 7 దొరికే ఆపిల్ ధరలు కొత్త సంవత్సరం ఆరంభం కావొస్తుండడంతో వీటి ధర ఆకాశాన్ని అంటింది. రూ.100 లకు 2,3 తప్ప విక్రయించడం లేదు. వీటిని కొనేందుకు ఉన్నతస్థాయి వారు తప్ప సామాన్యులకు అందుబాటు లో లేవు.

**పెరిగిన మద్యం విక్రయాలు :**

నూతన సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ జిల్లా మద్యం ఏరులై పారింది. డిసెంబర్ 31 ఒక్కరోజే రూ.6 కోట్ల విక్రయాలు దాటడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జిల్లా మొత్తం మీద 10500 బీరు బాటిళ్ల కేసులు, 10500 మద్యం బాటిళ్ల కేసులు విక్రయించినట్లు సమాచారం.

# సంక్షేమ కార్యక్రమాలకు రూ.60వేల కోట్లు ఖర్చు


హాజరైన వివిధ శాఖల అధికారులు



జన్మభూమి సీడీని విడుదల చేస్తున్న దృశ్యం

మొదటి పేజీ తరువాయి

మరో 100 పెన్షన్లు మంజూరు చేసే అధికారం ఇచ్చామన్నారు. ప్రస్తుతం జన్మభూమిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, దీన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. గత మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతో పాటు రాబోయే మూడు సంవత్సరాల్లో చేపట్టబోయే కార్యక్రమాలను కూడా వివరించా లన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 13శాతం, ఈ సంవత్సరం 25.4శాతం వృద్ధిరే టును సాధించామన్నారు. అనంతరం జన్మభూమి ఆడియో సీడిని మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ -2 రామస్వామి, డీఆర్ఓ గంగాధర్ గౌడ్, జడ్పీ సీఈఓ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కలదిన్నెలో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

ముందుకు రాలేదని గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు ఆగ్రహించాయి. దళితుల ఇళ్లకు వెళ్లే తాగునీటి పైప్‌లైన్‌ను పగులగొట్టారు. దళితులతో మాట్లాడినా.. వారికి సహకరించినా.. రూ.5 వేలు జరిమాన అని చాటింపేసిన ఘటన రుద్రవరం మండలం, నక్కలదిన్నెలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బాలతిమ్మయ్య(90) అనే వృద్ధుడు అనారోగ్యం తో శనివారం మధ్యాహ్నం మరణించారు. అయితే ఈ రోజు ఖననం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో గ్రామంలో గత కొన్నేళ్లుగా ఎట్టిగా పనిచేసే దళితులు జవాజు పుల్లన్న, ఏలిషాకు సమాచారం ఇచ్చారు. అయితే వాళ్లు గుంత తీయడానికి వస్తామని చెప్పి.. ఎవరి పనిమీద వారు వెళ్లిపోయారు. ఎలాగైనా రావాలని బాలతిమ్మయ్య కుమారుడు లక్ష్మయ్య పలుమార్లు కబురు పంపారు. అయినా వారు రాలేదు. దీంతో జేసీబీతో గుంత తీసి బాలతిమ్మయ్య మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ సంఘటనతో ఆగ్రహించిన గ్రామపెద్దలు అందరూ కూర్చొని దళితులతో ఎవరూ మాట్లాడకూడదూ.. సహాయం చేయకూడదు.. పనులకు పిలవకూడదని తీర్మాణం చేశారు. అలాగే వారితో ఎవరు మాట్లాడినా. నిత్యావసర సరుకులు అమ్మినా రూ.5వేలు జరిమాన అని విధిస్తామని గ్రామంలో చాటింపు వేశారు. అలాగే దళిత కాలనీకి వెళ్లే తాగునీటి పైపులైన్ ను పగులగొట్టి నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో దళిత కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. జరిగిన విషయాన్ని వారికి వివరించారు. ప్రస్తుతం పోలీసులు గ్రామ పెద్దలను పిలిపించి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఈ సంఘటనతో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముందస్తు జాగ్రత్తగా పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు.


గ్రామంలో గుమికూడిన అగ్రవర్ణ వర్గీయులు

## కొత్తగా ..హ్యాపీగా


నూతన సంవత్సర వేడుకలలో చనుగొండ్ల చిన్నారులు

గూడూరు, డిసెంబర్31, మనం న్యూస్: మండలంలోని ప్రజానికం 2017కు విడ్కోలు పలుకుతూ 2018కు గ్రాండ్‌గా వెల్‌కం చెప్పారు. ఆదివారం సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు చిన్న పెద్దా తేడా లేకుండా వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. కేరింతల మధ్య కేక్‌ను కట్ చేస్తూ ఆనందోత్సవాల మధ్య గడిచిన సంవత్సరానికి వీడ్కోల్ పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. పలువురు కుటుంబ సభ్యులతో కలసి నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలుకుతూ మిఠాయిలు పంచుకున్నారు. వేడుకల్లో చనుగొండ్ల గ్రామానికి లక్ష్మిప్రసన్న, అనుష, హరిత, కీర్తన, మల్లిక, కుప్పేత, దీప్తి, వరుణ్ సందీప్, రవిందర్, సిద్ధు, రాఘవెంద్ర పాల్గొన్నారు.

## సీవీ రామన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నూతన సంవత్సర వేడుకలను ప్రిన్సిపాల్ ఏ అశ్వక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీవీరామన్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ టి.రాఘవేంద్ర, కేఎన్ఆర్ స్కూల్ యాజమాన్యం టి.గోపినాథ్, టి శ్రీదేవిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీవీ రామన్ యాజమాన్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. గత సంవత్సరం విజయాలు, తీపి గుర్తులుగా మదిలో ఉంచుకుని విద్యార్థులు నూతన సంవత్సరంలో కూడా మరిన్ని అద్భుత విజయాలు, ఆవిష్కరణలు చేయాలని కోరారు. అలాగే సమాజంలో సామాజికంగా ఎవరు ఎటువంటి వివక్షకు గురికాకుండా స్వాలంభన, స్వాభిమానంతో జీవించేందుకు తగిన వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేయడమే నూతన ఉత్సాహం మనకు కలుగజేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు, ఎస్ షరీఫ్, కే అఫ్రోజ్, సి.వెంకటేశ్వర్లు, సరిత, శారద, కల్పన, రఫిక్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గ్రస్థులకు బియ్యం, దుప్పట్లు పంపిణీ



కర్నూలు, డిసెంబర్ 31, మనంన్యూస్ : సాయి ఎడ్యుకేషనల్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ(సెరుడ్స్) స్వచ్ఛంద సంస్థ, సేవ్‌ది చైల్డ్ పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని లెప్రసీ కాలనీకి చెందిన 50 మంది నిరాధరణకు గురైన పేద, కుష్టు వ్యాధి గ్రస్తులకు బిస్కెట్లు, బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సంస్థ గోర్ల మల్లికార్జున మాట్లాడుతూ.. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలో ప్రతి బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు సంవత్సరం అంతటా.. ఏదో ఒక మంచి పనిచేయుటకు తమ సంస్థ ముందు ఉంటుందని, అదే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెప్రసి కాలనీ వాసులు, నాయకులు మహేంద్ర, జ్ఞానేశ్వర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాధికారిక మిత్రలే అన్ని శాఖలకు కీలకం!

**● ప్రభుత్వ పథకాల చేరువే లక్ష్యం**

పాములపాడు, డిసెంబర్ 31, మనం న్యూస్ః డ్వాక్రా సంఘాలపై పరోక్షంగా పట్టుబిగించేందుకు ప్రభుత్వం సిద్దమైందని తెలుస్తుంది. దీర్ఘకాలంగా ఈ సంఘాల్లో ఉన్న యానిమేటర్ల వ్యవస్థను రద్దు చేసింది. కొత్తగా సాధికార మిత్రలను ప్రవేశ పెట్టింది. ప్రభుత్వ కార్యాలయాలకు వీరె కీలకం కానునారని, ప్రజలకు అధికారులకు మధ్యవర్తులు కానున్నారని తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 35కుటుంబాలకు ఒకరు చొప్పున ఈ సాధికార మిత్రలను నియమించింది. సుమారు వంద నుంచి 150మంది ఓటర్లకు ఒకరు చొప్పున నియమితులయ్యారు. వీరు వారి పరిధిలోని 35 కుటుంబాల్లో ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న లబ్దిదారుల వివరాలు సేకరించడం. ఆధార్, రేషన్ కార్డులు, మరుగుదొడ్డి ఉందా,లేదా అని పరిశీలించడం. అలాగే ఎన్టిఆర్ వైద్యసేవ ఫీజు రియంబర్స్మెంట్, బిసి, ఎస్సి, కాపు, బ్రహ్మణ తదితర సంక్షేమ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన అర్థికసాయం అందుతున్నాయా, లేదా, ప్రభుత్వ పథకా లు ఎంత వరకు ఉపయోగించుకుంటున్నారు. ఇతర పథకాలకు అర్హులా,కాదా ఇలాంటివి అనేక సమాచారాలను సేకరించాల్సి ఉంటుంది. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్లో మండల సాధికార మిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి ప్రత్యేక బుక్లెట్, కరపత్రాలు ఇచ్చారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పలురకాల పథకాల గురించి శిక్షణలో విశ్లేషించారు. ప్రభుత్వ పథకాల్ని ఏవిధంగా దరిచేర్చాలో ఈ సాధికార మిత్రలకు వివరించారు. ఈ నెల 30వ తేది వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించామని వెలుగు ఏపిఎం మధుబాబు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వెలుగు ఏపీఎం మధుబాబు పాములపాడు మండలం లోని 13గ్రామ పంచాయితీల్లో మొత్తం 394మందిని కేటాయించాము. వీరు ప్రభుత్వ, ప్రజల మధ్య వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. అలాగే మండల మహిళ సమాఖ్య నూతన కమిటీని కూడా ఎన్నుకున్నట్లు తెలిపారు.



సాధికారిక మిత్రలకు శిక్షణ ఇస్తున్న అధికారులు



ఏపీఎం మధుబాబు

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగన్న

**● హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి, యువజన సంఘాల నేతలు**



రంగన్న

కర్నూలు, డిసెంబర్ 31, మనంన్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జి. రంగన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసెంబర్ 28 నుంచి 30వ వరకు గుంటూరులో రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా రంగన్న ఎన్నికయ్యారు. రంగన్నది జిల్లాలోని ఎమ్మిగనూరు స్వగ్రామం. ఇంటర్లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాల పట్ల ఆకర్షితులై అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. మొదట ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడిగా, తాలూకా కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. విద్యారంగంలో వస్తున్న మార్పుల పట్ల, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విదానాలపై ధీర్ఘకాలిక పోరాటాలు కొనసాగిస్తూ వస్తున్నారు. అంతేకాక దేశంలో అత్యధిక మెంబర్ షిఫ్ కలిగిన జిల్లాగా కర్నూలును మొదటి స్థానంలో నిలిపారు. అయితే ప్రస్తుతం విద్యారంగంలో వస్తున్న మార్పులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ధీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో రంగన్నను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసినట్టు ఆ సంఘం సభ్యులు చెబుతున్నారు. ఈ సందర్భంగా రంగన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర పదవిని కట్టబెట్టిన ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులకు, ఏఐవైఎఫ్, సీపీఐ నేతలకు కృతజ్ఞతలన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టిన నేతల నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించడంలేదన్నారు. అంతేకాకా ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహించి ప్రభుత్వ రంగ విద్యను నీరుగారుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై దీర్ఘకాలిక పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాకాషాయికరణ వేగవంతం చేస్తోందని, కాషాయికరణకు వ్యతిరేఖంగా పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలను ఏకం చేసి ఐక్య ఉద్యమ నిర్మాణానికి కృషి చేసి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. మరో పక్క రంగన్న ఎన్నికపై జిల్లాకు చెందిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలు శ్రీరాములు గౌడ్, శివశంకర్, సోమశేఖర్, మహేంద్ర హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేసి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్

# కౌతాళంలో బాలికల హైస్కూల్ను ఏర్పాటు చేయాలి

కౌతాళం డిసెంబర్31 (మనం న్యూస్): మండల కేంద్రమైన కౌతాళంలో ప్రభుత్వం బాలికల బాలికల హైస్కూల్ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ప్రమోద్కుమార్ కోరారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ జెండాను యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌతాళం మండలం విద్య పరంగా వెనెకబడి ఉందని అక్షరాస్యతను పెంపొందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో 3 మండాలాలలో మోడల్ స్కూల్ ఉన్నా నేటికి కౌతాళం మండలంలో లేకపోవడం విచారకరమన్నారు. కావున ప్రభుత్వం బాలికల హైస్కూల్తో పాటు మోడల్ స్కూల్ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. జూనియర్ కళాశాలకు ప్రహరిగోడను నిర్మించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్ధానిక నాయకులు శంకర్, మహేశ్, లింగన్న, నాగరాజులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న నాయకులు

## డిగ్రీ విద్యార్థిని అదృశ్యం కేసు నమోదు



గూడూరు డిసెంబర్ 31, మనం న్యూస్ ః పట్టణంలో డిగ్రీ విధ్యార్ధిని గొల్లమోరుసు ఉప్పరి ఉమామహేశ్వరి (19) అనే విధ్యార్థిని అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన గొల్లమోరుసు ఉప్పరి రామచంద్ర కుమార్తె ఉప్పరి ఉమామహేశ్వరి గూడూరు పట్టణంలోని ఓ ప్రవేటు కాలేజిలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న విధ్యార్ధిని రోజు పులకుర్తి గ్రామం నుండి బస్సు ద్వారా రాకపోకలు జరిపేదన్నారు. అయితే శనివారం రోజు లాగే ఉధయం 9 గంటల సమయంలో కాలేజీకి బయలు దేరిందని సాయంత్రం 6 గంటల తరువాత కూడా ఇంటికి రాకపోవడంతో సమీపంలోని పలు ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో గూడూరు పోలీసు స్టేషన్లో తండ్రి ఉప్పరి రామచంద్ర ఫిర్యాదు చేశారన్నారు. సాటి విద్యార్థిపై అనుమానం పట్టణంలోని పడమర బీసీ కాలనికి కురువ శాంతకుమార్ , అధృశ్యమైన యువతి ఒకే కాలేజీలో చదువుతున్నారని తన కుమార్తెను అతడే అపహరించారని ఫిర్యాదులో బాదిత తండ్రి పేర్కొన్నారు. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## జనవరి 5నుంచి పాములపాడులో ఆత్మకూరు జోనల్స్ గేమ్స్



ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి

పాములపాడు, డిసెంబర్ 31, మనం న్యూస్ః 201718 విద్యా సంవత్సరం గాను ఆత్మకూరు జోనల్స్ గేమ్స్ను జనవరి 5వ నుంచి తేది నుంచి 7వ తేది వరకు ఎఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా శనివారం విలేకర్లతో మాట్లాడుతూ 36పాఠశాలలు, 14 క్రీడాం శాలలో జూనియర్, సీనియర్ విభాగాలలో కలిపి 1800మంది విద్యార్ధులు పాల్గోంటున్నారని తెలిపారు. ఇందులో పాములపాడు, ఆత్మకూరు, కొత్తపల్లి, వెలుగోడు మండలాల పాఠశాల విద్యార్థులు 207టీమ్లుగా ఏర్పడి గేమ్స్లో పాల్గోంటారని తెలిపారు. ఎస్పివై రెడ్డి భోజనాల సదుపాయాలు కల్పించనున్నారని తెలిపారు.

## పౌరుల హక్కులకు భంగం కలిగించరాదు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

కౌతాళం డిసెంబర్31 (మనం న్యూస్): పౌరుల ప్రాధమిక హక్కులకు ఇతరులు భంగం కలిగించ రాదని కౌతాళం ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి అన్నా రు. మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో పౌరుల హక్కులపై గ్రామస్తుల తో అవగామన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం ప్రాధమిక హక్కులను కల్పించిందన్నారు. పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించినపుడే సమాజంలో సమస్యలు పరిష్కారమవుతా యన్నారు. ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరు హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ భీమయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పందుల దాడిలో వ్యక్తికి గాయాలు



కొలిమిగుండ్ల, డిసెంబర్ 31, మనంన్యూస్ : స్థానిక కొలిమిగుండ్ల గ్రామంలో అందె నరేంద్ర(56) అను వ్యక్తి ఆదివారం ఉదయం పొలంలో పనినిమిత్తం వెళ్తుండగా పొలం వెళ్లే మార్గం మధ్యలో సొప్పశేను దగ్గర హటాత్తుగా పంది వచ్చి మీదపడి దాడి చేశాయి. దీంతో బాదితుని చేతి కి గాయాలవటంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. గ్రామంలో పందులను లేకుండా చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## సమస్యలపై యుటిఎఫ్ నిరంతర పోరాటాలు



యుటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

కౌతాళం డిసెంబర్ 31 (మనం న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణమూర్తి అన్నారు. కౌతాళంలోని స్థానిక హైస్కూల్‌లో 2018 యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల సంఘాలలో యుటిఎఫ్ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్రను పోషిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అందరికి విద్య కోసం పాటుపడుతున్నామన్నారు. సిపిఎస్ రద్దు కోసం కలసికట్టుగా పోరాటాలు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం జగదీశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, మండల అధ్యక్షుడు అబ్దుల్ సలీం, యుటిఎఫ్ నాయకుడు శివకుమార్‌గౌడ్, రాణికుమారి, బసవరాజు, రాజేశ్‌నాయక్, నారాయణప్ప, కస్తూరిబా గాంధీ బాలికల అధికారిణి అంజలిదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రౌడూరులో భూమి రికార్డులు గల్లంతు



కౌతాళం డిసెంబర్ 31 (మనం న్యూస్): మండల పరిధిలోని రౌడూరు గ్రామంలో భూముల రికార్డులు గల్లంతైనా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం డివిజన్ నాయకులు మల్లయ్య, మండల కార్యదర్శి లింగన్నలు ఆరోపించారు. ఆదివారం గ్రామంలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెం.1 నుండి 100 సర్వే నెంబర్ వరకు భూములకు సంబంధించి అడంగల్, ఇతర రికార్డులు గల్లంతు కావడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని కాలనీల లోను సిమెంటు రోడ్లు, డ్రైనేజిలను నిర్మించాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు రాందాసు, నారాయ ణప్ప, మనుమప్ప, శంకరప్ప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీ రామచంద్ర మిషన్ అధ్వర్యంలో ధాన్య తరగతులు

- ధ్యానం పై అవగాహన ర్యాలీ




పత్తికొండ, డిసెంబర్ 31, మనం న్యూస్ ః శ్రీ రామచంద్ర మిషన్ హర్ట్ ఫుల్ నెస్ అధ్వర్యంలో అధ్యాత్మిక గురువు శ్రీ కమలేష్ .డి.పటేల్ గారి తో ఉచిత ధాన్య తరగతులు నిర్వహిస్తున్నటు ప్రశిక్షడు అంజినేయులు తెలిపారు. ప్రశిక్షురాలు శ్యామల మాట్లాడుతూ యంత్రిక జీవన విధానంలో ధాన్యం ఏంత గానో అవసరం అని ఈ నెల 1,2,3 తారీఖులలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు శ్రీ రామచంద్ర మిషన్ వేదికగా ఉచిత ధ్యాన తరగతులను నిర్వహిసున్నమని ఒకటవ తారీఖున రిలాక్షన్ రెండవ రొజున పునరుజ్జీవనం సరళీకృతం చెసుకొనుట చివరి రొజున నీ అంతరాత్మతో అనుసంధానం అద్యాత్మిక ధ్యానతరగతులు నిర్వ హిస్తున్నమని ప్రజలు పెద్ద సంఖ్యలో హజరు కావలని కోరారు.

# జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



సమావేశాన్ని బహిష్కరించిన ప్రాజాప్రతినిధిలు



మాట్లాడుతున్నా నోడల్ ఆఫిసర్ లక్ష్మిప్రసాద్



ఎంపిడిఓకు వినతిపత్రంఅందిస్తున్నా దృశ్యం

హొళగుంద, డిసెంబర్ 31 (మనంన్యూస్)ః వచ్చే నెల 2వతేది నుండి11వతేది వరకు జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని నోడల్ ఆఫిసర్ లక్ష్మిప్రసాద్ తహశీల్దార్ సతీష్,ఎంపిడిఓ మేరి మండల ప్రజలకు,ప్రాజాప్రతినిధులను కోరారు ఆదివారం మండల పరిషత్ కార్యలయంలో సమావేశం నిర్వహించారు. 2వ తేదిన హొన్నూర్,మార్లమడికి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజలు ఇచ్చే ఆర్జీలను స్వికరిస్తామన్నారు. అధేవిధంగా 3వతేదిన పెద్దగోనేహాళ్,ఎండిహళ్లి గ్రామాల్లో, 4వ తేదిన వందవాగలి, గజ్జహళ్లి గ్రామాల్లో 5వ తేదిన హెబ్బటం,లింగంపల్లి గ్రామాల్లో, 6వ తేదిన సమ్మతగేరి, కోగిలతోట గ్రామాల్లో, 8వతేదిన నెరణికి, సుళవాయి, 9వతెదిన నెరణికితాండ, ఎల్లార్తి గ్రామాల్లో,10వ తేదిల్లో ఇంగళదహాళ్,చిన్నాహ్యాట గ్రామాల్లో 11వతేదిన హొళగుంద గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపిటిసి సభ్యులు, సర్పంచేలు అభ్యంతరం వ్యక్తం చేస్తు గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు సమస్యలు పరిష్కరంకాలేదని మళ్లి ఇప్పుడు జన్మభూమి మాఊరు అంటు కార్యక్రమాలు నిర్వహించడం దండగా అంటు సభ్యులు మల్లికార్జున, కెంచప్ప, వన్నూర్‌సాబ్ సర్పంచులు మల్లికార్జున,చంద్రన్న సమావేశాన్ని బహిష్కరించారు. గ్రామంలో మాకు ఓట్లు వేసి గెలిపించినా వారంత మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ఎ పనులు చేశారు.చెప్పిన సమస్యలు ఎమిపరిష్కరిస్తారని నిలదీస్తున్నారని వారు అధికారులకు చెప్పారు. రేపు గ్రామాల్లో వచ్చి ప్రజలకు ఎమి చెబుతారని ప్రశ్నించారు.ప్రజలు చెప్పిన సమస్యలకు పరిష్కరిస్తామని అనుకుంటే గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించాని చెబుతు ఎంపిడిఓ మేరికి వినతి పత్రం అందించారు. ఈ సమావేశానికి వివిధ శాఖాధికార్లు హజరైయ్యారు.

# అందరి సహకారంతో జన్మభూమిని విజయవంతం చేద్దాం

కౌతాళం డిసెంబర్31 (మనం న్యూస్): అందరి సహకారంతో కౌతాళం మండలంలో 2వ తేది నుండి 11వ తేది వరకు జరుగుతున్న 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపిడివో బంగారమ్మ అన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై అధికారులు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు ఎవరైనా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో బంగారమ్మ

విదేశాలలో ఉన్నట్లయితే వారి సహకారంతో అభివృద్దికి తమ వంతుగా ప్రయత్నాలు చేయాలన్నారు. పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యాల సాధన కోసం చిత్తశుద్దితో పనిచేద్దామన్నారు. 2న నదిచాడి, కుంబళనూరు, 3న కాత్రికి, బాపురం, లింగాలదిన్నె, 4న రౌడూరు, ఉప్పరహాళ్, 5న బదినేహాళ్, కుంటనహాళ్, 6న తోవి, ఎరిగేరి, 7న కామవరం, ఉరుకుంద, 8న చిరుతాపల్లి, మల్లనహట్టి, చూడి, 9న హాల్వి, వల్లూరు, 10న గోతుల దొడ్డి, గుడికంబాలి, 11న పొదలకుంట, సులేకేరి, కౌతాళంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి లక్ష్మి, తహశీల్దార్ మల్లికార్జున, ఈవోఆర్‌డి సూర్యనారాయణ, మండల ఏఈలు సోమన్న, మద్దిలేటి, రంగస్వామి, ఏవో నరసింహులు, ఏపిఎం జనార్ధన్, ఏపివో కృష్ణమూర్తి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జన్మభూమి

దేవనకొండ డిసెంబర్ 31 మనం న్యూస్ః ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన జన్మభూమిలో బాగంగా మండలంలో రేపటి మంగళవారం నుండి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్న స్థానిక తహశీల్దార్ బాలగణేషయ్య తెలిపారు.ఆదివారం ఆయబ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల టీంలను రెండు బాగాలుగా విభజించారని అందులో తహశీల్దార్ టీంగా తహశీల్దార్ పిఆర్ ఎఇ వెలుగు ఎపియం హెల్త్ ఆఫీసర్ ఎఇఓ ఆర్ఐ సిఆర్‌పి గంగన్న యన్ఆర్‌జిఇయస్ ఇసి హౌసింగ్ ఎఇ నాయుడు విధ్యుత్ ఎఇ ఐసిడియస్ సంజీవరాయుడు ఇఓ పిఆర్,ఆర్‌డి యంపిడిఓ టీం యంపిడిఓ ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ వెలుగు నరసన్న డాక్టర్ ప్రతిభ ఎఓ అల్తాఫ్ అలీఖాన్ ఎయస్ఓ నాగేంధ్ర పశు వైధ్యులు బాలక్రిష్ణ ఎపిఓ క్రిష్ణ మోహన్ యంఇఓ యోగానంద్ హౌసింగ్ ప్రహ్లాద ట్రాన్స్‌కో లైన్‌మెన్ ఐసిడియస్ ఆరోగ్యమ్మ ప్రాజెక్ట్ ఆఫిసర్ మధు ఇరిగేషన్ ఎఇ సోమన్న రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి వీరిని ఆయా గ్రామాలలో జనవరి 2 నుంచి 11వరకు జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని లబ్దిదారులు వారి సమస్యలను విన్నవించుకొని అర్జీ ద్వారా విన్నవించుకోవాలని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఆత్మకూరు,డిసెంబర్ 31, మనం న్యూస్: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను యువత, ప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని వివిద చర్చిలల్లో ఆదివారం సాయంత్రం నుండి క్రిష్టియన్ మత ఆచారం ప్రకారం రాత్రి ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు, నూతన సంవత్సర వేడుకులను జరిపేందుకు కేకులను సిద్ధం చేసుకున్నారు. సాయంత్రం 5గం నుండి గౌడ్‌సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, ప్రదాన కూడలిలల్లో పోలీసులు పహారా కాస్తు యువకులు మద్యం సేవించి మోటారు సైకిళ్ళపై వేగంగా వెళ్ళకుండ నియంత్రిస్తున్నారు. రాత్రి 10 తరువాత యువకులు మద్యం సేవించిన వారు ప్రమాదాలకు గురికాకుండా,గొడవలు జరుగకుండా ఉండేందుకు సీఐ ఆద్వర్యంలో ఎస్పై వెంకటసుబ్బయ్య తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మండల ప్రజలకు శుభాకాంక్షలు



దేవనకొండ, డిసెంబర్ 31, మనం న్యూస్ ః దేవనకొండ మండల ప్రజలకు అధికారులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు లోక్ సత్తా పార్టీ ఆలూరు నియోజక వర్గ ఇన్చార్జ్ రామదాసు గౌడ్ మండల యంపిపి రామచంధ్ర నాయుడు మరియు కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్‌లు నూతర సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని ఈ ఏడాది మండల ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. లోక్ సత్తా పార్టీ నాయకులు ఆదివారం అర్ధరాత్రి కేక్‌ను కట్ చేసి ఒకరొకొకరు ఆనందాన్ని పంచుకున్నారు.

## 2 నుండి జన్మభూమి కార్యక్రమాలు

కొత్తపల్లె,డిసెంబర్ 31, మనం న్యూస్: ప్రజాసమస్యల పరిస్కరం కోసం ప్రభుత్వం చేపట్టుతున్న జన్మభూమి కార్యక్రమాలు 2 వ తేదినుండి ప్రారంభం అవుతున్నట్లు యమ్‌పిడిఓ కమాలాకర్ రావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2 న ఎర్రమఠం, 3న ముసలిమడుగు,4న పి గుమ్మడాపురం, శివపురం, 5నగొకవరం, 6న ఎదురుపాడు, 7 నందికుంట, 8 దుద్యాల, 9న కొక్కెరంచ, 10న గువ్వలకుంట్ల, వీరాపురం, 11న కొత్తపల్లె గ్రామాలలో ఉదయం 9గంటలనుండి 1గంటవరకు జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఆయా గ్రామపంచాయితీల ప్రజలు వారి సమస్యలను జన్మభూమి కమిటి ధృష్ఠికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు.

# పరిశుభ్ర బస్టాండ్ గా తీర్చి దిద్దుతాం

కర్నూలు(కార్పొరేషన్), డిసెంబర్ 31, మనం న్యూస్ ః రాష్ట్రంలోనే పరిశుభ్ర బస్టాండ్ గా తీర్చి దిద్దాతామని మున్సిపల్ కమీషనర్ హరినాథ రెడ్డి అన్నారు. స్వచ్ఛాభారత్ లో భాగంగా ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లింగ మార్పిడి చేసుకున్న వాళ్లందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వచ్ఛ భారత్ లో పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ హరినాథ్ రెడ్డికొత్త సంవత్సరంలో కర్నూల్ ను క్లీన్ ,గ్రీన్ సిటీగా చేస్తామన్నారు మున్సిపల్ కమీషనర్ హరినాథ్ రెడ్డి. కర్నూల్ బస్టాండ్ ను రాష్ట్రంలోనే అత్యుత్తమ బస్టాండ్ గా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛ కర్నూల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గోపీనాథ్ జెట్టి తో కలిసి కమీషనర్ బస్టాండ్ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నిత్యం వేలాది మంది





ప్రయాణించే కర్నూల్ బస్టాండ్ ప్రాంతం శుభ్రం చెయటం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. స్వచ్ఛ కర్నూల్ సాధించడంలో భాగంగా ప్రతి వారం ఒక ప్రాంతాన్ని ఎంచుకొని శుభ్రం చేస్తామన్నారు. వీలైనన్ని మొక్కలను నాటి గ్రీన్ సిటీగా తయారుచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్థానికులు, యువకులు ఒక టీమ్ గా ఏర్పడి తమ ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ రాత్రి సమయంలో బస్టాండ్ ప్రాంతం కాస్త భయానకంగా ఉందని చెప్పారు. ప్రయాణికుల భద్రత విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మున్సిపల్, పోలీస్ అధికారులు ఇలా పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# ఒక పాయింట్ తగ్గిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

- **141టీఎంసీలుగా జలాశయ నీటిమట్టం నమోదు**



శ్రీశైలంప్రాజెక్టు(డిసెంబర్31) మనం న్యూస్ ః శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఒక రోజు వ్యవధిలో ఒక పాయింట్ మేర తగ్గింది. ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 869.90అడుగులుగా జలాశయ నీటి నిల్వలు 141.3285 టీఎంసీలుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్బ జల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడం లేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000 క్యూసెక్కులు, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,701క్యూసెక్కుల నీరు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600క్యూసెక్కుల నీరు మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 6,301క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి పంప్‌మోడు పద్దతిలో 2.374మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసి జలాశయానికి 3,575క్యూసెక్కుల నీటిని చేరవేశారు. గడచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి 2.276మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు అందించారు. ఈ ఉత్పాదనకుగాను జలాశయం నుంచి 4,247క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం దిగువ సాగర్‌కు విడుదల చేశారు.

# జనవరి 2 నుండి జన్మభూమి కార్యక్రమం

బేతంచెర్ల,డిసెంబర్31,మనం న్యూస్;-జనవరి 2 వ తేది నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం లో అందరూ పాల్గొని, విజయవంతం చేయలని జడ్ పి టి సి పద్మావతి అన్నారు.ఇంచార్జ్ ఎంపిడిఒ మోహన్ కుమార్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం జరిగింది. అనంతరం జడ్పిటి సి పద్మావతీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సంక్షేమ పథకాలు ఏ విదంగా అందుతున్నాయి మరియు ఏమిచెస్తే ప్రజలు మరింత ఆనందంగా ఉండగలుగుతారు వంటి విషయాలు ప్రజలకు తెలియజెసి ఏమైనా సమస్యలు ఉంటే ఈ కార్యక్రమంలో అర్జీలు పెట్టుకోవడం, గత జన్మభూమి కార్యక్రమంలో



ఇచ్చిన అర్జీలు ఎంతవరకు కంప్లీట్ చేశామో తెలియజేయాలని ఆమె అన్నారు. జనవరి2 వ తేదీ నుండి జరగబోయే కార్యక్రమాలు ఈ విధానం ఉన్నాయి. 2న రంగాపురం, అంబాపురం,3 న గుటూ పల్లి, తవిసికొండ, 4 న రహిమాన్పురం, హెచ్. కొట్టాల,5న ఆర్. బుక్కపురం, ఆర్. కొత్తపల్లి, 6 న యం. పెండెకల్, ముద్దవారం,7 న గోర్లగుట్ట, కొలుములపల్లి,8 న బుగ్గ ని పల్లి, సిమెంట్ నగర్,9 న యంబయి, సంకలపురం,10సీతారామాపురం,గోరుమనుకొండ, 11 న బేతంచెర్ల, కె. కె. కొట్టాల లో జరిగునని రెండు టీం లు గా ,ఒకటి ఎంపీడీఓ గ్రూప్ మరొకటి యం ఆర్ ఓ గ్రూపులుఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ మోహన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జి కిట్టమ్మ ,ఎంపీటీసీలు,సర్పంచులు, సెక్రటరీలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి

శ్రీశైలంప్రాజెక్టు డిసెంబర్ 31 మనం న్యూస్ ః సున్నిపెంట బస్టాండ్‌కు సమీపంలో నివాసం ఉంటున్న శివ కుమార్ ఆచారి (28) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. సున్నిపెంట పట్టణంలో గత కొంతకాలంగా శివకుమార్ ఆచారి హమాలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.



**- మృతి చెందిన శివకుమార్ ఆచారి**

అయితే స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గత మూడు రోజులుగా ఇంట్లో భార్యభర్తల మద్య వివాదం చోటుచేసుకుందని తెలిసింది. ఆదివారం ఉదయం అపస్మారక స్థితిలో పడిఉన్న శివ ను స్థానికులు వెద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయమై సున్నిపెంట సబ్‌ఇన్స్పెక్టర్ హెచ్.ఓబులేసు విఛ్చి రణ వివరగా మృతుని తల్లి జయమ్మ అతని కుమారుని మృతిపై అనుమానం ఉందని ఫిర్యాదు ఇచ్చిందని అమె ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా మృుతినికి రెండేళ్ల లోపు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

## ఎపి మం.అర్.పి.ఎస్ కార్యలయం ప్రారంభం



పత్తికొండ , డిసెంబర్ 31, మనంన్యూస్ ః ఎపి. యం.అర్.పి.యస్ నియెజకవర్గ కార్యలయం నందు జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాలోనే ఎ.బి.సి.డి వర్గీకరణ బిల్లు పెట్టలని ఆయన డిమాండ్ చేసారు తదనంతరం పత్తికొండ లో ని నియోజకవర్గ కార్యలయం ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వాబనగిరి భాను , ప్రకాష్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథ్ జిల్లా కార్యదర్శి ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన చైర్మన్ బివిరామిరెడ్డి



**టిడిపి పార్టీ కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన చెర్మెన్ బి.వి.రెడ్డి**

ఆళ్లగడ్డ, డిసెంబర్ 31, మనం న్యూస్ ః పేరాయి పల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖరెడ్డి ఆదివారం నాడు ఆకస్మికంగా మృతి చెందారు మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బివి రామిరెడ్డి మృతిచెందిన చంద్రశేఖరరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బివి రామ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర రెడ్డి టిడిపి పార్టీ కార్యకర్తని పార్టీకి ఎనలేని సేవలు చేశారని ఇలాంటి వ్యక్తి క్యాన్సర్తో చనిపోవడం బాధాకరమని ఒక గొప్ప టిడిపి కార్యకర్తను కోల్పోయామని ఈ సందర్భంగా తెలియజేశారు మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రామ్మోహన్ టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దినఫలం (జనవరి 1)

**మేషం** (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

**వృషభం** (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

**మిథునం** (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

**కర్కాటకం** (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

**సింహం** (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య** (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

**తుల** (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

**వృశ్చికం** (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

**ధనస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

**కుంభం** (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

**మీనం** (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధితో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.



# 9వ రోజు చేరుకున్న సెక్యూరిటీ గార్డ్స్ దీక్షలు



కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : సెక్యూరిటీ గార్డ్స్ బకాయిపడ్డ జీతాలు చెల్లించాలని, 18 నెలల పీఎఫ్ బకాయిలు, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, జై బాలజీ కాంట్రాక్టర్ పై 420 కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనే డిమాండ్లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహార దీక్ష 9 వ రోజు చేరుకున్నాయి. ఈ దీక్షలను గవర్నమెంట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేయించుకొని జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్ ను అరెస్టు చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని,లేకపోతే భవిష్యత్ లో జరిగే ఆందోళనలకు ఆసుపత్రి అధికారులు, జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. పి.ప్రభాకర్ మాట్లాడుతూ 9 రోజులు కార్మికులు కడుపు కాల్చుకొని ఆందోళనలు చేస్తున్న కాంట్రాక్టర్ ను కదలించడంలోను, సమస్యను పరిష్కరించడంలోను అధికారులు విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, భవన నిర్మాణ సంఘం నాయకులు నరసింహులు, నల్లన్న, రమేష్, రహీం, శ్రీనివాసరావు, మాణిక్యం,ఈశ్వర్, కిట్టు, జయరామిరెడ్డి లు సంఘీభావం తెలిపారు.

# సభ్యులు క్రమశిక్షణతో మెలగాలి



కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలగాలని సీపీఐ నగర కార్యదర్శి రసూల్ తెలిపారు. నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం సీపీఐ పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ ఏ రంగానికి సంబంధించిన పార్టీ సభ్యుడైన పార్టీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్నారు. ప్రస్తుతతం మనల్ని పాలిస్తున్న ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి స్వప్రయోజనాల కోసం ఆరాటపడుతున్నారన్నారు. ప్రజలకు అందాల్సినవి అందనీయకుండా దీన స్థితిలోకి నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వచ్చే ఎన్నికల లో ఇలాంటి నాయకులను బరతం పట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు వెంకటేష్, శ్రీనివాసరావు, నల్లన్న, రహిమాన్, మహ్మద్ హుస్సేన్, రమేష్, గోపాల్, ఇబ్రహీం, విజయ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :**

ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, సహాయ కార్యదర్శిగా ఎండీ హుస్సేన్, కార్యదర్శిగా ఇబ్రహీం, కార్యవర్గ సభ్యులుగా రహిమాన్, నల్లన్న, రమేష్, ఇర్మియ లను ఎన్నుకున్నారు.

# మౌజన్ ఫారక్ సాహెబ్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : రాజమండ్రి నూరాని మసీదు మౌజన్ ఫారుక్ సాహెబ్ ను మసీదులో నిద్రిస్తున్నప్పుడు అతి కిరాతకంగా నరికి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని వైయస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హాఫిజ్ ఖాన్, ఎస్డీపీఐ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ అహ్మద్ అలీఖాన్ డిమాండ్ చేశారు. హత్యను నిరసిస్తూ జమాతే ఉలేమాన్‌హిల్ మరియు అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉమర్ అరబిక్ కాలేజి నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, క్రిస్టియన్, బీసీ, ముస్లిం వ్యతిరేక విధానాలను పెంచి పోషిస్తున్నాయని మండి పడ్డారు. అక్లాక్ కుటుంబ హత్య, అమలాపురం ఘటన, కేరళ మతదురంహకార ప్రదర్శనలు విజయవాడలో విస్తరణ పేరుతో కూల్చిన ముస్లిం, క్రైస్తవ, హిందు ఆలయాలే దీనికి పరాకాష్ట అన్నారు. లౌకిక ప్రజాతంత్ర వాదులు వీటిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అలాగే ఫారుక్ సాహెబ్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, నింధితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వ్స్ జాతీయ కార్యదర్శి శ్రీనివాసరావు, అమీర్, సయ్యద్ రోషన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకోసం బీసీ లు కృషి చేయాలి



కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : జ్యోతిరావు పూలే కళలు కన్న రాజ్యాధికార కోసం బీసీ నాయకులు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.మద్దిలేటి యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం 5 వ వార్షికోత్సవ సభ ఆదివారం స్థానిక బుదవారిపేట లోని సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లు రాజకీయంగా ఎదగాలంటే చట్ట సభల్లో రిజర్వేషన్ లు సాధించినప్పటికే రాజకీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆ దిశగా బీసీలు ఉద్యమించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తుందో ముందే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు దండు శేషు యాదవ్ కేక్ కట్ చేసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితీ అధ్యక్షులు అయ్యన్న యాదవ్, రమణమ్మ, శేఖర్, గిరిధర్, ఖాసీం, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నూలు వాసి ఎంపిక పై హర్షం



కోసిగి, డిసెంబర్ 31 (మనం న్యూస్) : కర్నూల్ జిల్లాకు చెందిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జి. రంగన్న ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం హర్షణీయమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ప్రకాష్, హనుమంతు, ఈరేష్ లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎంపికైన రంగన్న ను ఆదివారం జిల్లా నాయకులు పూల మాలలతో అభినందించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 47వ రాష్ట్ర మహాసభలను నిర్వహించా రని తెలిపారు.ఆ కార్యక్రమం లో జిల్లా నాయకుడికి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించడం గరవించదగ్గ విషయ మన్నారు.

# ఘనంగా బుడ్డా వెంగళరెడ్డి 117 వర్ధంతి

ఉయ్యాలవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్ : ఈ రోజు అపర దానకర్ణుడు అయిన బుడ్డా వెంగళరెడ్డిగారి(జనవరి 1, 1840 – డిసెంబరు 31, 1900) 117వర్ధంతి కావున ఆయన గారి యొక్క చరిత్రను మరొక్కమారు తెలుసు కుందాం. 1866 కాలంలో సంభవించిన డోక్కల కరువు కాలంలో తన ఆస్తినంతా ధారపోసి ఎంతో మంది ప్రాణాల్ని కాపాడిన మహా దాత.తల్లి దండ్రులు నల్లపురెడ్డి మరియు వెంకటమ్మవీరు కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో నల్లపురెడ్డి మరియు వెంకటమ్మ దంపతులను జన్మించాడు. ఇతడు పెద్దగా చదవకపోయినా తల్లినుండి దానగుణాన్ని దాని గొప్పదనాన్ని తెలుసుకున్నాడు.రెడ్డిగారు మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నారు. కానీ ఒక్క భార్యకు కూడా సంతానం కలుగలేదు. అందు వలన తన తమ్ముని కుమారుని దత్తత తూసుకున్నాడు.1866 కాలంలో వీరి కీర్తి ప్రతిష్ఠలు విన్న పేద ప్రజలు బళ్ళారి, చిత్తూరు, వైఎస్ఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి తండోపతండాలుగా ఉయ్యాలవాడ చేరి రెడ్డిగారిని ఆశ్రయించారు. వారి దీనస్థితిని అర్థంచేసుకున్న రెడ్డిగారి ఇంట్లో ఉన్న ఆరు పుట్ల ధాన్యాన్ని గంజి కాయించి వేలాది కుటుంబాల ఆకలిని తీర్చారు. పూటకు ఎనిమిది వేలకు తక్కువ కాకుండా తిండి పెట్టారని అంచనా. వంటమనిషి గంగన్న ఆకాలంలో చేసిన సేవలకు మెచ్చిన రెడ్డిగారు అతనికొక బంగారు కడియం తొడిగి సత్కరించారు. అనంతర కాలంలో స్వగ్రామంలో పాఠశాలను నెలకొల్పి శివరామశాస్త్రి అనే పండితుని కుటుంబాన్ని పోషిస్తూ విద్యాదానం చేశారు.ఈయన సేవలను గుర్తించి అప్పటి మద్రాసు ప్రభుత్వం విక్టోరియా బంగారు పతకాన్ని బహూకరించింది. ప్రభుత్వం ఈయన్ను ప్రావిన్సియల్ జ్యూరీ యొక్క సభ్యునిగానూ, మద్రాసు గవర్నరు కౌన్సిల్ యొక్క గౌరవ సభ్యునిగానూ చేసి గౌరవించింది. ఈ సన్మాన సభ ఢిల్లీలో 1877 జనవరి 1వ తేదీన జరిగింది. ఆ బంగారు పతకముపై క్రింది విధంగా చెక్కబడింది. 1866వ సంవత్సరంలో సంభవించిన క్షామకాలమందు, నిరాధారముగా నుండిన, తన స్వదేశస్థుల పట్ల జరిపించిన ఉత్కృష్ట ఔదార్యమునకు గాను, హర్ మైజెస్టి రాణిగారి వల్ల చేయబడిన శ్రేష్టమైన గణ్యతకు ఆనవాలుగా బుడ్డా వెంగళరెడ్డిగారికి బహుమానమివ్వబడినది .రెడ్డిగారు ప్రతి సంవత్సరం శివరాత్రి నాడు స్వగ్రామంలోని అగస్తేశ్వర దేవాలయంలో ఉత్సవాలు జరిపి, పండితులను సత్కరించి, అన్నదానాలు చేసేవారు.మరణం:మహాదాతగా పేరుగాంచిన వెంగళరెడ్డి గారు డిసెంబరు 31, 1900 తేదీన శివసాయుజ్యాన్ని పొందారు. ఆతని కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుంది. అతన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు వివిధ జానపద కళలలో అతన్ని కీర్తిస్తుంటారు.శ్రీవెంగళరెడ్డిగారి గురించిన ఐతిహ్యం:ఒక పేదబ్రాహ్మణుడు వెంగళరెడ్డిగారిని తన యింటిలో త్వరలో జరగనున్న శుభకార్యం నిమిత్తంగా ఏదైనా ద్రవ్యసహాయం చేయమని అర్థించాడు. రెడ్డిగారు అంగీలో చేయిపెట్టి ఒక నోటు తీసి ఇచ్చారు. అది చిన్నమొత్తం. ఆ బ్రాహ్మణుడు చిన్నబుచ్చుకున్నాడు. అది చూసి రెడ్డిగారు అర్థితో, అయ్యా, మీ ప్రాప్తం అంతే ఉన్నది అన్నారు. కాని బ్రాహ్మణుడికి నమ్మకం కలుగ లేదు. అప్పుడు రెడ్డిగారు తన కోడలిని పిలచి ఒక చేటలో బియ్యమూ దానిలో గూడంగా ఆ బ్రాహ్మణుడికి ఇచ్చిన నోటుతో పాటు మరొక వంద నోటును కూడా ఉంచి తీసుకొని రమ్మన్నారు. అలా ఆవిడ తెచ్చిన పిదప, బ్రాహ్మణోత్తముడు స్వయంగా చేయిపెట్టి బియ్యపుచేటలోనుండి తీసుకొంటె మొదట రెడ్డిగారు ఇచ్చిన నోటే తిరిగి లభించింది. తదుపరి, రెడ్డిగారు రెండవనోటుని బియ్యపుచేటనుండి ఆ బ్రాహ్మణుడికి వెలికి తీసి చూపి, తన వాక్యం సత్యం అని ఋజువు చూపారట.

# ఇంతియాజ్ అహ్మద్ సేవలు మరువలేనివి




సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి చైర్మెన్ ఎన్ఎండీ ఫరూక్


నంద్యాల ( క్రైం), డిసెంబర్ 31, మనంన్యూస్ : డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ సేవలు మరువలేనివి మండలి చైర్మన్ ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఆదివారం నాడు స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ను పలువురు నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా పరూక్ గారు మాట్లాడుతూ. నంద్యాల విద్యారంగం పై 35 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం లో డాక్టర్ యస్ ఇంతియాజ్ అహ్మద్ చెరగని ముద్రవేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నంద్యాల శాసనసభ్యుడు భూమ బ్రహ్మానందంరెడ్డి. కర్నూలు. కడప. అనంతపురం జిల్లాల. టీచర్ ఎంఎల్సి కత్తి నరసింహారెడ్డి,ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాను. సుబ్రహ్మణ్యాశ్వరరావు పరమేశ్వరరెడ్డి,నంది గ్రూప్ పైపుల ఎండీ యస్ శ్రీ దర్ రెడ్డి,బొజ్జ దశరథరామిరెడి. మఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 1982 లో ప్రైవేటు రంగంలో నంద్యాల పట్టణంలో మొట్ట మొదటగా జూనియర్ కళాశాలను స్థాపించిన ఘనత ఇంతియాజ్ అహ్మద్ కే దక్కుతుదన్నారు. రాజకీయంగా నా ఎదుగుదలలో డాక్టర్ ఇంతియాజ్ సహకారం మరువ లేనిదన్నారు. భూమ బ్రహ్మానందంరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారు. తన విద్యా సంస్థల ద్వారా 32 సంవత్సరాల్లో. నంద్యాల ప్రాంత ప్రజలకు అందించిన సేవలు వెలకట్ట లేనివి అని అన్నారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ. విద్యారంగంలో విశేషంగా రాణించిన. ఇంతియాజ్ అహ్మద్ గారు. పదవీ విరమణ తరువాత ప్రజాసేవలో నిమగ్నమై రాజకీయం గా కూడా రాణించాలని అన్నారు. డాక్టర్ నౌమాను మాట్లాడుతూ నంద్యాల విద్యావ్యవస్థలో డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారు మగ ధీరుడు. అని కొనియాడారు. డాక్టర్ యస్ ఇంతియాజ్ అహ్మద్ గారు ప్రసంగిస్తూ. 1982 లో కేవలం 80 మంది విద్యార్థులతో ప్రారంభం అయిన నేషనల్ కళాశాల అంచెలంచెలుగా అభివృద్ధి. చెందుతూ నేడు 6000 మంది విద్యార్థులు 300 మంది అధ్యాపకుల స్థాయిలో ఏదిగిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు గా నేషనల్ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతోమంది సహకరించారని వారందరికీ. పేరు పేరునా శిరస్సు వంచి నమస్కారిస్తునట్లు ఆయన అన్నారు. ముఖ్య అతిథులుతో పాటు. పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల కరస్పాండెంట్లు ఆద్యాపకులు పూర్వ పు విద్యార్థులు పలువురు డాక్టర్లు ఇంజనీర్లు. పుర ప్రముఖులు. డాక్టర్ యస్ ఇంతియాజ్ అహ్మద్ ఘనంగా సన్మానించారు.

# హంద్రీనీవా నీటితో జిల్లాలోని చెరువులన్నీ నింపాలి

ఆలూరు డిసెంబర్.మనం న్యూస్ః కర్నూలు జిల్లాలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువ నీటిని జిల్లాలోని అన్ని చెరవులకు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు మరియు రిజర్వాయర్ లను వెంటనే నింపాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆరకట్ల నవీన్ కిషోర్ డిమాండ్ చేశారు.ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హంద్రీనీవా నుండి జిల్లాలోని చెరువులను నింపుటకు జిల్లా కలెక్టర్ గారిని, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్ వారిని డిమాండ్ చేసినట్లు వారు తెలిపారు. కర్నూలు జిల్లా నీటిని తరలించి అనంతపురం జిల్లాలోని అన్ని చెరవులను నింపుతున్న ప్రభుత్వం మరి మన జిల్లాను ఎందుకు నిర్లక్ష్యం చేస్తన్నారని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు, అనంతపురం జిల్లా నాయకుల ఒత్తిడి మేరకు ప్రభుత్వం ఈ విధానం అవలంబించడం మంచి పద్దతి కాదన్నారు. మేము అనంతపురం జిల్లాకు నీటిని ఇచ్చినందుకు బాధ పడలేదని, అనంతపురం జిల్లా చెరవులన్నీ నిండి ఉప్పొంగుతున్నందువలన ఇప్పటికైనా కర్నూలు జిల్లాకు న్యాయం చేయాలని కోరుతున్నామని వారన్నారు.ఈ సంవత్సరంలో అధిక వర్షాలు వచ్చినా అనేక చెరవులు ఇంకా ఖాళీగా ఉన్నాయి, భూగర్భ జలాలు కూడా అడుగంటి పోయాయి అన్నారు. ఇప్పటికైనా కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సాగునీటి కి సమస్య లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో చిదానంద, రవీంద్ర రావు, నాగప్ప, మల్లికార్జున, సంపత్, అనిల్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు,లైసెన్స్ రద్దు



డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తున్న ఎస్ఐ సుధాకర్ రెడ్డి

పాములపాడు, డిసెంబర్ 31, మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకలో రాత్రి పూట తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు,లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఎస్ఐ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక బస్టాండ్ వద్ద తాగి వాహనం నడుపుతున్న వాహనాదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేశారు. ప్రభుత్వ సెల్ లో వారి ఆధార్ అనుసంధానం చేసి సమాచారం సేకరించారు. వాహనాలను స్టేషన్ కు తరలించారు. మండలంలోని గ్రామాల్లో రాత్రి పూట ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రూల్స్ ఉల్లంఘన చేస్తే వారిపై కఠిన చర్యలు, జరీనామ విధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నగదును అందజేస్తున్న దృశ్యం

మహానంది, డిసెంబర్31,మనంన్యూస్. ప్రమాద వశ్యాతు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన శ్రీరాములు కుటుంబానికి ఆదివారం తెలుగుదేశం పార్టీనేతల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఉల్లి మధు, కిట్టు, క్రాంతి కుమార్ యాదవ్ లు శ్రీ శైల నియోజకవర్గపు సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్యకు11వేల రూపాయల నగదును అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులుకందుల రఘు రామి రెడ్డి,సుబ్బరామయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అందుబాటులో కె.యి.శ్యామ్ బాబు

పత్తికొండ, డిసెంబర్ 31, మనం న్యూస్ : పత్తికొండ టీడీపీ పార్టీ కార్యలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ చెన్నమ నాయుడు మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలకు పత్తికొండ లో నే ఉంటారని పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో హజరు కావ లని తెలియజేశారుఈ కార్యక్రమంలో టి.ఎన్.టి. యు.సి .జిల్లా అధ్యక్షుడు అశోక్ కూమార్ ,పార్టీ సీనియర్ నాయకులు బి.టి.గొవింద్ ,మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామంజినేయులు ,పార్టీ ఉపాధక్షులు చిన్నహల్తి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# నేడే అంబా భవానీ రథోత్సవం

- రథోత్సవానికి ముస్తాబైన ఆర్లభండ
- కొలిచే వారికి కొంగు బంగారంగా కొలుదీరిన అమ్మవారు
- మఠం పీఠాధిపతి శ్రీశ్రీ మఠ్రిస్వామి ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు నిర్వహణ
- కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుండి తరలి రానున్న భక్తులు

కోసిగి, డిసెంబర్ 31 (మనం న్యూస్) : కోసిగి మండల పరిధిలోని ఆర్లభండ గ్రామంలో కోరిన కోర్కెలు తీరుస్తూ ప్రజల ఆయు రారోగ్యాలను కాపాడుతూ కొండపై వెలసి నిత్య పూజలు అందు కుంటున్న శ్రీ అంబా భవానీ మాత రథోత్సవ వేడుకలకు ఆర్లభండ గ్రామం అంగరంగ వైభవంగా ముస్తాబు అయ్యింది. శాంభవీ మాతగా పేరుగాంచిన అంబా భవానీ మాత రథోత్సవ వేడుకలు ఆర్లభండ మఠం పీఠాధి పతులు మఠ్రిస్వామి, రత్నమాంబ దంపతుల ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ చాంద్రాయన హేవలంబి నామ సంవత్సరం పుష్య శుక్ల చతుర్థి అయిన సోమవారం నాడు అశేష భకుత్ మధ్య జరుగ నున్నాయి. ప్రత్యక్షదైవం అంబా భవానీ : కోసిగి మండల పరిధి లోని వందగల్ గ్రామంలోని ప్రజలు స్యాఖ సంతోషాలతో ఉండాలని భావించి అదే గ్రామానికి చెందిన వెంకావ దూత, కృష్ణావ దూత లు స్థానిక కొండలో ఓచోట తపస్సు చేయడం మొదలెట్టారు. వారు చేస్తున్న తపస్సును గమనించిన స్థానికులు గ్రామానికి చెడు చేయ బోతు న్నారని ఆగ్రహించి వారిని రాళ్లతో తరమి కొట్టారు. దాంతో ఆ మహాను భావులు అక్కడి నుండి బయలుదేరి జన సంచారం లేని ఆర్లభండ గ్రామం సమీపంలో ఉన్న కొండను చేరుకున్నారు. ప్రజలను పాపాల నుండి రక్షించాలని ఆశించి ఆ మహాత్ములు ఆ కొండపై అమ్మవారి కొరకు తపస్సు చేయడం మొదలెట్టారు. వారి తపస్సుకు చలించిన అమ్మవారు ప్రత్యక్షమై ఏమి కోరికలు ఉన్నాయి, కోరుకోండి అని చెప్పిన ట్లు సమాచారం. ప్రజలను చెడు అలవాట్లకు, పాపాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని, మోసాలు, వ్యసనాల బారి నుండి ప్రజలందరినీ రక్షించాలని, రైతులకు మంచి దిగుబడులు వచ్చేలా పంటలు పండాలని, సుఖ సంతోషాలతో సోదర భావంతో మెలిగేలా చూస్తూ, సంతాన ప్రాప్తురాలుగా వెలుగొందాలని కోరినట్లు పూర్వికుల నుండి చెబుతున్న సమాచారం. ఆ విధంగా శాశీబవీ మాతగా ప్రత్యక్షమై అంబా భావానీగా పూజలు అందుకొంటుందని గ్రామ స్తుల నమ్మకం. అప్పటి నుండి గ్రామంలో తపస్సు చేసిన మహాత్ముల వంశస్తులు అయిన ఆర్లభండ మఠం పీఠాధి పతులు శ్రీ మఠ్రిస్వామి, రత్నమాంబల ఆధ్వర్యంలో ప్రతి యేటా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆయన వాయితీగా వస్తుంది. అమ్మవారి రథోత్సవ వేడుకలను తిలకించడానికి కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతోంది. అలాగే అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చు కోవడానికి వైకాపా, టీడీపీ నాయకులు రావడం జరుగుతొందని నిర్వహకులు, గ్రామ సర్పంచ్, పెద్దలు తెలిపారు.



పూజలు అందు కుంటున్న అమ్మవారు



మఠం పీఠాధి పతులు మఠ్రిస్వామి, రత్నమాంబ



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : ఇంజనీరింగ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం పట్టణంలోని ఆమె స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం రాయలసీమ ప్రాంతం కోసం అనేక పోరాటాలు చేస్తున్నారని ఆమె అభినంధించారు. అలాగే రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి, ఇంటింటికి ఉద్యోగం హామిని నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.నాగేశ్వరరెడ్డి, గౌరవ అధ్యక్షులు నక్కల మిట్ట శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు మనిల్ కుమార్, సోసల్ మీడియా కన్వీనర్ కొండల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, కోశాధికారి హరికృష్ణ, ఉపేంద్ర, శ్రీధర్‌రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, ఆర్‌వైపీఎస్ అధ్యక్షులు వీవీ నాయుడు, ఆర్‌వీపీఎస్ అధ్యక్షులు రవి కుమార్, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు బెల్లం మహేశ్వరరెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 7న 5కే రన్

కర్నూలు, డిసెంబర్ 31, మనం న్యూస్ : జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేది 5కే రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ డీఎస్‌డీఓ, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో 5రన్ ఏర్పాట్లపై సమీక్ష నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేది 2వేల మందితో ఉదయం 8గంటలకు సి.క్యాంపు సర్కిల్ నుంచి అవుట్ డోర్ స్టేడియం వరకు 5కే రన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల చెక్‌పోస్ట్ నుంచి డీఎస్ఏ అవుట్ డోర్ స్టేడియం వరకు ట్రాఫిక్ నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులు సూచించారు. సి.క్యాంప్, కలెక్టర్, రాజ్‌విహార్, మౌర్యాఇన్, 5రోడ్ల కూడలి, స్టేట్ గెస్ట్ హౌస్, అవుట్ డోర్ స్టేడియం వరకు ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే సంబంధిత కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని డీఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. రన్ ఏర్పాట్లును 50మంది పీడీ, పీఈటీలను ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. కాలేజీ, ఇతర విద్యా సంస్థల విద్యార్థులని 5కే రన్‌లో పాల్గొనే చూడాలని ఆర్ఐఓ, డీవీఈఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జన్మభూమి లోగోతో కూడిన టీ షర్టును కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో సీపీఓ ఆనంద్ నాయక్, డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు, డిసెంబర్ 31, మనంన్యూస్ : జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, బ్యాంకర్లు, సిబ్బంది, రైతులు, మీడియా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలందరికి కలెక్టర్ ఎస్. సత్యనారాయణ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంపదలు, సంతోషాలతో వర్ధిల్లాలన్నారు. మన జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆశించారు.

## ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

కర్నూలు, డిసెంబర్ 31, మనంన్యూస్ : 2018 సంవత్సరం జిల్లా, రాష్ట్ర ప్రజలు ఆయు, ఆరోగ్యాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుఖ సంతోషాలతో జీవించాలని ఏపీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అభివృద్ధి వైపు పయనిస్తోందని చెప్పారు. మరింత అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించడంతో పాటు సీఎం చంద్రబాబుకు అండగా ఉండాలని కోరారు. ఈ సంవత్సరం ప్రజలందరికి అంతా మంచి జరగాలని కోరారు.

# వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

బనగానపల్లె, డిసెంబర్ 31, మనం న్యూస్ : వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి వడ్డెరలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో ఎదగాలి అని ఆంధ్ర రాష్ట్ర హస్తకళల చైర్మన్ బండారు అంజన్ రాజు అన్నారు. బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో వడ్డెర మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దయ్య బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ దాట్ల శ్రీరాములు పాల్గొన్నారు జాతీయ కన్వీనర్ శిల్పిసుబ్బరాయుడు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు అంజన రాజ్ మాట్లాడుతూ వడ్డెర కులస్తులు కడు బీద వారని రోజూ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారిని అన్ని రంగాల్లో ముందుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎలాంటి పురోగతి లేదని ఆయన తెలిపారు. వడ్డెరల ఎదుగుదలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలన్నారు. అలాగే మంత్రిమండలిలో వడ్డెరలకు స్థానం కల్పించాలని కోరారు. వడ్డెరల జీవనోపాధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గనుల లీజుల్లో కూడా వడ్డెరలకు భాగస్వామ్యం కల్పించాలని ఆయన కోరారు. రాళ్ల కొట్టడం, మట్టి పని చేయడమే వీరు ప్రధాన వృత్తిగా ఎంచుకుని జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఉండడానికి ఇల్లు లేని వారు కూడా ఎందరో ఉన్నారని వీరి స్థితిగతులను గమనించి ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వడ్డెరల ఎదుగుదలకోసం ఈ ప్రాంతంలో శిల్పి సుబ్బరాయుడు ఎంతో కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. అయితే ఆయనకు సహకరించే వారు చాలా తక్కువ మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తనకోసం కాకుండా ఆయన జాతి కోసం, వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తున్నాడని ఎమ్మెల్యే అన్నారు. అయితే వడ్డెర కులస్తుల లోకూడా కూడ ఐక్యత లోపించిందని ఎమ్మెల్యే అన్నారు. గత 20రోజులుగా వడ్డెర మహాసభ విజయవంతం చేసేందుకు శిల్పి సుబ్బరాయుడు ఎంతో కృషి చేసినప్పటికీ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనకపోవడం సరికాదన్నారు. అయితే వడ్డెర కులస్తులు స్థితిగతులు తనకు పూర్తిగా తెలుసునని వారికోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. వారి ఎదుగు దల కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తన నియోజకవర్గ పరిధిలోని ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందుండి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. సమస్యల సాధన కోసం వడ్డెర కులస్తులు వెన్నంటి ఉంటాం అని ఎమ్మెల్యే తెలిపారు. తన వద్దకు వడ్డెర కులస్తులు ఎందరో వచ్చి పనులు చేయించుకుని వెళ్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముందు ముందు కూడా పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. వారి ఉపాధి కోసం తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. వారికి ఎలాంటి అవసరమున్న తనను కలవ వచ్చును తెలిపారు. అనంతరం పలువురు వక్తలు వడ్డెరల సమస్యల గురించి వివరించారు. మహాసభకు విచ్చేసిన వారందరికీ ఎమ్మెల్యే జనార్ధన రెడ్డి తన సొంత ఖర్చులతో భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల కన్వీనర్ బత్తుల వెంకటయ్య, బిసి సంఘం కన్వీనర్ చాట్ల శ్రీరాములు, మండలం కన్వీనరు గోగుల తిరుపాలు, అవుకు మండల కన్వీనర్ బాలుడు, లక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులతో పాటు ఆయా మండలాల నుండి మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# బూత్ కమిటీలను శక్తి కేంద్రాలుగా మారుస్తాం

- ఆర్డీఎస్ కుడి కాలువను కోసిగిలో వెళ్ళేటట్లు చెయ్యాలి
- పులికనుమ ప్రాజెక్ట్ ద్వారా కోసిగి రైతాంగానికి సాగు, తాగు నీరివ్వాలి

కోసిగి, డిసెంబర్ 31 (మనం న్యూస్) : బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా ఆదేశాల మేరకు బీజేపీ గ్రామ స్థాయి కమిటీలను శక్తి కేంద్రాలుగా మారుస్తామని బీజేపీ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు, మంత్రాలయం ఇంఛార్జి గుడిసె శివన్న పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోసిగిలో ఆ పార్టీ నాయకులతో సమావేశమై ఆయన మాట్లా డారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లో 230 గ్రామ స్థాయి బూత్ కమిటీలు ఉన్నాయన్నారు. వాటిలో ప్రతి 5 బూతు కమిటీలను కలిపి శక్తి కేంద్రాలుగా మార్చి బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామని శివన్న చెప్పారు. బూత్ కమిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తుంగభద్ర కుడి కాలువ ద్వారా రాయలసీమ ప్రాంతానికి రావాల్సిన 4 టీఎంసీల నీటిని వాడుకునే హక్కు రాయలసీమ వాసుల హక్కు అన్నారు. ఆ నీటివాటాను తరలించడానికి ఏర్పాటు చేయనున్న కుడి కాలువ ఏర్పాటుకు సంబంధించిన రూట్ మ్యాప్ కౌతాళం మండలం మేలిగనూరు నుండి కొత్త పల్లి వరకు సిద్ధంగా ఉందని, ఆ రూటులో కుడికాలువను కోసిగి గుండా వెళ్ళేటట్లు చూడాలన్నారు. అలా చెయ్యక పోతే కోసిగి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే పులికనుమ ప్రాజెక్టు నిర్మాణంలోకి సాగు భూము లను కోల్పోయిన కోసిగి మండలం రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగు నీరు ఇవ్వాలని కోరారు. పులికనుమ ప్రాజెక్టు నుండి కోసిగి వైపు ప్రత్యేక తూమును ఏర్పాటు చేసి ఆ ప్రాజెక్టు ద్వారా కోసిగి వాసులకు సాగు, తాగు నీటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. కార్యక్రమంలో కోసిగి, మంత్రా లయం, పెద్ద కడుబూరు మండలాల బీజేపీ నాయకులు మల్లారెడ్డి, భంగారయ్య, జోసెఫ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రామిరెడ్డి, అనుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 2నుంచి 11 వరకు జన్మభూమి కార్యక్రమం



సమీక్ష సమావేశం పాల్గొన్న ఎంపీడీవో చిన్న రాముడు

ఆళ్లగడ్డ, డిసెంబర్ 31, మనం న్యూస్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని వచ్చేనెల జనవరి 2నుంచి 11 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ జన్మభూమి ,మావూరు కార్యక్రమాన్నీనిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏ చిన్న రాముడు పేర్కొన్నారు. ఆదివారంనాడు మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయాలని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తలపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమము ప్రజల సంక్షేమం ప్రజల బాగోగులు అలాగే గ్రామస్థాయి నుండి ప్రణాళికలు తదితర అంశాలపైన ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను తీసుకొని వాటిద్వారా పరిష్కారమయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు జనవరి రెండో తారీకు నుండి ఉదయం బతలూరు నల్లగట్ల మూడవ తేదీన గూబగుండం 4న పేరాయపల్లి గోపాలపురం 5న మిట్టపల్లి మఠ్రిపల్లి 6న యాదవాడ ఓబులంపల్లి 7న అహోబిలం 8న బాచేపల్లే కృష్ణాపురం 9 న జమ్మల దీన్నే చింతకొమ్మదిన్నె 10న పాత కందుకూరు కోట కందుకురు 11న లింగందిన్నె ఆయా గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని కనుక ప్రజలందరూ జన్మభూమి కార్యక్రమాన్ని పాల్గొనీ వారికి సమస్యలు ఉంటే అర్జలద్వారా స్వీకరిస్తామని ఆయన తెలిపారు. జడ్పీటీసీ చాంద్బాషా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలోనైనా ప్రభుత్వాధికారులు ప్రజల సమస్యల పైన వారి వారిచ్చే ఆర్జీలను తీసుకొని సమస్యలు పరిష్కరించ వలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపతహాసిల్దార్ సత్యా శ్రీనివాసులు మధుసూదన్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## యువతకు నిరుద్యోగ సమస్య తీరుతుంది

- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ




ఎమ్మిగనూరు అర్బన్ డిసెంబర్ 31, (మనంన్యూస్): పట్టణంలోని శ్రీనివాస సర్కిల్ నందు ఆదివారం సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ సమస్య ఉండకూడదని, వలసలు వెళ్లకూడదని హెచ్‌ఆరం కంపెనీలతో లింక ప్పె ఇక్కడ ఉద్యోగాలు కల్పించేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో కంప్యూటర్స్‌ను తెప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామదాసుగౌడు, మాచాని శివన్న పాల్గొన్నారు.

## కొత్త సంవత్సర స్వాగతానికి సిద్ధమైన యువత



ఎమ్మిగనూరు అర్బన్ డిసెంబర్ 31,(మనంన్యూస్): పట్టణంలో యువత 2017 సంత్సరానికి గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు యువత సిద్ధమయ్యారు. ముఖ్యంగా బేకరీలు, రెస్టారెంట్‌లు కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా యువతతో కిక్కిరిసిపోయాయి. కస్టమర్లను ఆకర్షించేందుకు వెరైటీ కేక్స్, వాటిపై డిస్కౌంట్ వుంటుందని వ్యాపారస్తులు ప్రకటించడంతో వాటికి గిరాకి పెరిగింది. కిలో కేక్ రూ.220ల నుంచి 250లు పలుకుతుంది.

# దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



## కాంపిటీటివ్ ఎగ్జామ్స్

### జాగ్రఫీ

1. కిందివాటిలో ట్రపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. కిందివాటిలో సరికాని జత ఏది?
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూబాయ్

5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
1) గురుశిఖర్ 2) అనైముడి
3) సారామతి 4) దూప్‌గఢ్

10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
1) ఆరావళి పర్వతాలు - గురుశిఖర్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారామతి

12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) మహదేవ్ కొండలు
2) కైమూర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
1) కార్డమమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
1) పూర్వ కేంబ్రియన్
2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. జతపరచండి

| తీరం | రాష్ట్రం |
|---|---|
| i. సర్కార్ తీరం | a. పశ్చిమ బెంగాల్ |
| ii. వంగ తీరం | b. ఒడిశా |
| iii. కోరమాండల్ తీరం | c. ఆంధ్రప్రదేశ్ |
| iv. ఉత్కళ తీరం | d. తమిళనాడు |

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. కల్సూబాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
1) బాబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖొండాలైట్, షిస్ట్
4) ఖొండాలైట్, చార్నోకైట్

37. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
1) జవ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దారా

46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
1) కొర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) 3; | 2) 1; | 3) 2; | 4) 3; |
| 5) 2; | 6) 1; | 7) 4; | 8) 4; |
| 9) 2; | 10) 2; | 11) 4; | 12) 2; |
| 13) 4; | 14) 1; | 15) 2; | 16) 1; |
| 17) 4; | 18) 4; | 19) 3; | 20) 2; |
| 21) 1; | 22) 4; | 23) 4; | 24) 1; |
| 25) 3; | 26) 4; | 27) 3; | 28) 4; |
| 29) 3; | 30) 3; | 31) 1; | 32) 2; |
| 33) 2; | 34) 1; | 35) 4; | 36) 4; |
| 37) 4; | 38) 2; | 39) 3; | 40) 3; |
| 41) 2; | 42) 3; | 43) 1; | 44) 4; |
| 45) 2; | 46) 3; | 47) 3; | 48) 4; |
| 49) 3; | 50) 1; | 51) 3; | 52) 2. |

## ప్రవేశాలు

### బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- కోర్సులు: బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?

**1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
1) 2008 2) 2009
3) 2010 4) 2011

**2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
3) టోరాంటో 4) దుబాయ్

**3. 2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
1) వీనస్ విలియమ్స్
2) ఏంజెలిక్ కెర్బర్
3) గార్బిన్ ముగురుజా
4) కరోలిన్ వోజ్నియాకి

**4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ

5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
1) మార్చి 12 2) మార్చి 15
3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15

6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
3) హేమంత్‌రావు
4) రాజేంద్రసింగ్ బాబు

**7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
3) అర్చనా వర్మ 4) వృందా మదన్

8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
1) నార్వే 2) బంగ్లాదేశ్
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) నెదర్లాండ్స్

9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా

10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
1) జనవరి రెండో గురువారం
2) ఫిబ్రవరి రెండో గురువారం
3) మార్చి రెండో గురువారం
4) ఏప్రిల్ రెండో గురువారం

**11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో

**12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
1) 1857 2) 1867
3) 1877 4) 1887

**13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
3) పాట్నా హైకోర్టు
4) గుజరాత్ హైకోర్టు

**14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?**
1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ

**15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?**
1) శకుంతల 2) అహల్య
3) దమయంతి 4) సరస్వతి



## కాంపిటీటివ్ ఎగ్జామ్స్
## కరెంట్ అఫైర్స్

16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
1) ఫోర్డ్ 2) వోల్వో
3) జనరల్ మోటార్స్ 4) టయోటా

17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
1) ఆల్మటి, కజకిస్థాన్
2) లాగోస్, నైజీరియా
3) కరాచీ, పాకిస్థాన్
4) బుకారెస్ట్, రుమేనియా

18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
1) చెన్నై 2) ముంబై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ

**19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?**
1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్

**20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి**
1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
3) ఆర్మీనియా 4) మారిషస్

**21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?**
1) స్వీడన్ 2) నార్వే
3) నెదర్లాండ్స్ 4) జర్మనీ

**22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?**
1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
3) సామాజిక సేవ 4) ప్రజా సేవ

**23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?**
1) 31 2) 41 3) 33 4) 43

**24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?**
1) అమెజాన్ 2) ఒరాకిల్
3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే

**25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)**
1) కిరణ్ మజుందార్ షా
2) చందా కొశ్చర్
3) సావిత్రి జిందాల్
4) అరుంధతీ భట్టాచార్య

**26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?**
1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్

**27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?**
1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్

**28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?**
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

**29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?**
1) పనాజీ 2) న్యూఢిల్లీ
3) వారణాసి 4) భోపాల్

**30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?**
1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా

**31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?**
1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

### సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

## జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

### 12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మూలించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

## జీ-20 సదస్సులు

| సంవత్సరం | ఆతిథ్య నగరం | దేశం |
|---|---|---|
| 2008 నవంబర్ | వాషింగ్టన్ డిసి | అమెరికా |
| 2009 ఏప్రిల్ | లండన్ | యూకే |
| 2009 సెప్టెంబర్ | పిట్స్‌బర్గ్ | అమెరికా |
| 2010 జూన్ | టోరంటో | కెనడా |
| 2010 నవంబర్ | సియోల్ | దక్షిణ కొరియా |
| 2011 నవంబర్ | కేన్స్ | ఫ్రాన్స్ |
| 2012 జూన్ | లాస్‌కబోస్ | మెక్సికో |
| 2013 సెప్టెంబర్ | సెయింట్‌పీటర్స్‌బర్గ్ | రష్యా |
| 2014 నవంబర్ | బ్రిస్బేన్ | ఆస్ట్రేలియా |
| 2015 నవంబర్ | అంతాల్యా | టర్కీ |
| 2016 సెప్టెంబర్ | హాంగ్‌జూ | చైనా |
| 2017 జూలై | హాంబర్గ్ | జర్మనీ |

**13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.**

# ప్రజల్లో స్ఫూర్తి నింపి అభివృద్ధిని పరుగులు పెట్టించాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేక నోడల్ అధికారి మస్తాన్ వలీ



సమావేశంలో పాల్గోన్న మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు

పాములపాడు, డిసెంబర్ 31, మనం న్యూస్ః ప్రజల్లో స్ఫూర్తి నింపి మండల అభివృద్ధిని పరుగులు పెట్టించడం కోసం జన్మభూమిమా ఊరు కార్యక్రమం అని మండల ప్రత్యేక నోడల్ అధికారి మస్తాన్ వలీ అన్నారు. ఆదివారం మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో మండల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న 5వ విడత జన్మభూమి కార్యక్రమంజనవరి 2వ తేది నుంచి 11వ తేది వరకు జరుగుతాయని, ఇది ప్రజలందరికి పండుగలాంటిదని అన్నారు. 10రోజుల పాటు జరిగే ఈకార్యక్రమం ఈ దఫా వినూత్నంగా జరుగుతుందన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి రోజు ప్రజా గ్రామ సభలు జరుగుతాయని,ప్రతి రోజు జరిగే సభల్లో రోజుకొక అంశంపై ప్రజల వద్ద చర్చిస్తారన్నారు. 10రోజు కార్యక్రమంలో తొలిరోజు సంక్షేమంసంతృప్తి అనేఅంశంపైనా, రెండవ రోజు ఆరోగ్యంఆనందం, 3వ రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, 4వ రోజు విద్యావికాశం, 5వ రోజు మౌళిక సదుపాయాలకల్పన, 6న సహజ వనరుల అభివృద్ధి, 7వ రోజు వ్యవసాయంఅనుబంధ రంగాల అభివృద్ధి, 8వ రోజు సుపారిపాలనటెక్నాలజి, 9వ రోజుస్వర్ణాంధ్రప్రదేశ్‌పేదిరికంపై గెలుపు, 10వ రోజు ఆనంద లహరి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఎంఆర్‌ఓ నాగేంద్ర రావు మాట్లాడుతూ గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తామన్నారు. కొత్త ఫించన్లు, రేషన్ కార్డుల పంపీణీ,చంద్రన్న భీమా పంపీణీ జరుగుతాయని తెలిపారు. ఇంచార్జీ ఎంపీడీఓ దశరథ రామయ్య మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం భాగంగా అన్ని గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిత్ర లేఖన, క్రీడలు, రంగవల్లుల పోటీలు నిర్వహించడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసిలు పాల్గోన్నారు.

# మన ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ విజయభాస్కర్


ఆలూరు డిసెంబరు,31, మనంన్యూస్ః జన్మభూమి.. మన ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలూరు మండల ఎంపిడిఓవిజయభాస్కర్ అన్నారు. ఆదివారం ఆలూరు లోమండల పరిషత్ కార్యాలయంలో ఏడిఏరాజశేఖర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపిటిసిలు, సర్పంచులు, జడ్పీటిసిలు, అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 2వ తేది నుండి 12వ తేది వరకు జరుగు జన్మభూమి మనఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పకుండా హజరు కావాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామాలలోకి వెళ్లి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కారంచేయుటకు ప్రభుత్వ భాగస్వామ్యంతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వెంటనే పరిష్కారం అయ్యే వాటిని సంభందిత అధికారులు అక్కడికక్కడే పరిష్కారంచేయాలని సమయం పడే సమస్యలను జిల్లా అధికారులకు నివేదిక పంపాలని అన్నారు. ప్రతి గ్రామం లో జరిగే ఈ కార్యక్రమానికి మండల అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని వారు తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ సూర్యనారాయణప్రసాద్, మండల వ్యవసాయ అదికారి శ్రీనివాసరెడ్డి, ఏపిఓ చక్రవర్తి, ఏఈలు చౌడారెడ్డి, సంతోష్, ఈఓఆర్డీ మంజుల, సూపరిండెంట్ స్వర్ణలత, పంచాయతి కార్యదర్శులు, విఆర్వోలు,బసవన్నగౌడు,రవి,సత్యారాయణ, తిమ్మప్ప, ఐసిడిఎస్ అధికారులు దేవి జయమ్మ, ఏఎన్ఎం లు సుగుణమ్మ, లత, నిర్మల సర్పంచులు,ఎంపిటిసిలు నాగరాజు, పార్వతి, గోపాల్, పాల్గొన్నారు.

# జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బనగానపల్లి, డిసెంబర్, 31 మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. పట్టణంలోని మీర్ ఫజల్ అలీ ఖాన్ సమావేశ భవనంలో అధికారులకు జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బనగా నపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్దేశించిన తేదీలలో జన్మభూమి మా వూరి కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా విజయవంతం చేయాలని, ము ఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు రీతిలో కార్యక్రమా లు నిర్వ హించాలని ఆయన తెలిపారు. ఏ ఒక కార్యక్రమాన్ని వదలకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామస్తులను సంఘటితపరచి వారిలో మమేకమై కార్యక్ర మాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజోపయోగ కార్యక్రమాలు వాటి పనితీరు సమీక్షించాలని తెలిపారు. ఆయా గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులను కలుపుకొని వారి ఆటపాటల మధ్య కార్యక్రమాలు జరగాలన్నారు. అంగన్వాడి సెంటర్లను కూడా కలుపుకోవాలని మహిళల స్థితిగతుల పట్ల కూడా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏ అధికారి గ్రామీణ స్థాయి సిబ్బంది కూడా డుమ్మా కొట్టడానికి వీలు లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, మండల ఉపాధ్యక్షుడు శివ లింగా రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, తదితరులు హాజరయ్యారు.



సమావేశానికి హాజరైన అధికారులు

## ఎప్రిల్ వరకు సాగు నీటిని అందించండి



దిగువ కాలువలో సరఫరా అవుతున్నా నీరు

హొళగుంద,డిసెంబర్ 31 (మనంన్యూస్)ః ఎప్రిల్ నెల వరకు సాగు నీటిని అందించాలని రెతులు అధికారులను కోరుతున్నారు.మండలంలో దిగువ కాల్వు కింద రెతులు వరి,ఆరుతడి పంటలెనా పత్తి,మిరప,జోన్న,మొదలెన పంటెలను సాగు చేస్తారు.దిగువ కాలువెలో ప్రవహిస్తున్నా నీటి ఆధారంగా రెతులు పంటలను సాగు చేస్తున్నారు.ఈసారీ వర్షాబావ పరిస్థితులె కారణంగా డ్యాంకు పూర్తి స్థాయిలో వరద నీరు చేరక పోవడంతో బోర్డు అధికారులుఆన్ ఆండ్ ఆఫ్ పద్దతి ప్రకారంగా నీటిని అందిస్తున్నారు.ఆ నీటిని ఎప్రిల్ నెల వరకు అందిస్తే సాగు చేసుకుంటున్నా పంటలు గట్కెతాయని రెతులు తెలిపారు.కాగ తుంగభద్రడ్యాంలో43.118 టిఎంసిల నీటెనిల్వ ఉంది.3291క్యూసేక్స్‌ల నీరు వివిధ కాలువలకు సరఫరా చేస్తున్నారు.

## మోజన్-ఫరూక్ హత్య పై వైస్సార్సీపీ ఖండన



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరు, డిసెంబర్ 31, (మనం న్యూస్): ఎమ్మిగనూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం లో నూరాని మసీదులో మోజన్ ఫరూక్ హత్యపై తీవ్రంగా ఖండించారు. టీడీపీ హయాంలో ముస్లిం,మైనార్టీ వారికి భద్రతా లేదన్నారు. ముస్లిం, మైనారిటీలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 5%రిజర్వేషన్లు ఇచ్చారని ముస్లిం,మైనార్టీలకు పెద్దపీట వేశారని రాబోయే కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని తండ్రి బాటలో జగన్ గారు సుపరిపాలన చేస్తారని వ్యాఖ్యనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖాశింబేగ్, బుట్టారంగయ్య,హాజీవహబ్,రియాజ్ హమద్, ఎర్రకోట జగన్ యూత్ నాయకులు సయ్యద్ చంద్ ,వైస్ జగన్ యూత్ నాయకులు నజీర్ అహమ్మద్ మరియు శ్రీను ,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అప్రత్తంగా ఉండాలి:సిఐ

దేవనకొండ డిసెంబర్ 31 మనం న్యూస్ః గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ సిఐ విక్రమ సింహ స్థానిక యస్ఐ గంగయ్య యాదవ్ సూచించారు.ఆదివారం మండల ఫరిదిలోని పి.కోటకొండ గ్రామంలో వారు దండోరా వేయించి అక్కడ ప్రజలతో మాట్లాడుతూ అక్కడక్కడ గ్రామాలలో ప్రజలు పొలం తదతర పనులకు వెళ్ళిన సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలు పగులగొట్టి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.కాబట్టి మీరు మీ పనుల నిమిత్తం ఎక్కడికైనా వెళితే చుట్టు ప్రక్కల వారికి తెలుయజేయాలన్నారు.అంతే కాకుండా గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## త్రిపుల్ తలాక్ పై సర్వత్రా హర్షం

నందవరం, డిసెంబర్ 31, మనం న్యూస్ :ముస్లిం లో ఉన్న త్రిపుల్ తలాక్ పై కేంద్ర ప్రభుత్వం రద్దు బిల్లు ను లోక్ సభ లో ఆమోదించడం సంతోషకరమని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ జిల్లా మాజీ అద్యక్షకులు ఫక్రుద్దీన్ భాష ,టైలర్ వలి అన్నారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ దేశం లోని ముస్లి మహిళలకు రక్షణగా ఉంటుందని, 9 కోట్ల మహిళలకు రక్షణగా ఉంటుందన్నారు. అయితే పురుషులకు 3 సంవత్సరాలు జైలు విధించడాన్ని పునరాలోచించాలన్నారు. పురుషులకు జైలు విదిస్తే మహిళల పోషణ ఇబ్బందిగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో మాబు,చంద్ భాష ,రఫీ, వెంకటేష్,రెహమాన్ పాల్గొన్నారు.

# ముందుకు సాగని పేదవాడి పక్కా గృహాల నిర్మాణం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31ః ఎన్నో వాగ్దానాలు, పథకాలు, నిబంధనలున్నా పేదరిక నిర్మూలన అనేది అతిశయోక్తిగానే వుంది. దొరవారిసత్రం మండలంలో 46 రెవెన్యూ గ్రామాలతోపాటు మరో చిన్న గ్రామాలు 5 వున్నాయి. పక్కా గృహాలు పూర్తిగా నిర్మించుకోని కుటుంబాలు 30 శాతం వరకు వున్నాయి. అసంపూర్తిగా మధ్యలో ఆపివేయడం, లేక మొండిగోడలు, మరో విధంగా ఇటుకరాళ్లు కనిపిస్తూ కాపురం వుంటున్న ఇళ్లు 15 శాతం వరకు వున్నాయి. కల్లూరు, కల్లూరు కండ్రిగ, మీజూరు, కారికాడు, నాగనేరి, బూదూరు, ఉచ్చూరు, తుంగమడుగు తదితర గ్రామాలలో పేరుకు మాత్రమే పక్కా గృహాలు, లోపలికి వెళ్తే కింద ఇసుక వుంటుంది. మరికొన్ని ఇళ్లలో లోపలికి వెళ్లి చూస్తే ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ వుంటే వెలుపల ప్లాస్టరింగ్ వుండదు. ఇటుకరాళ్లను అమర్చిన గోడలు కనిపిస్తుంటాయి. ఇలా వుంది ఈ మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన స్థితిగతులు. అలాగే పక్కా గృహాలు మంజూరు కావాలంటే అధికార పార్టీ అని ముద్ర వుండాలి. మరోవైపు జన్మభూమి కమిటీకి అనుకూలంగా వుండాలి. ఇలా వుంటేనే పక్కా గృహాలు మంజూరవుతున్నాయని గ్రామస్తులు మనం



న్యూస్‌కి తెలిపారు. ఈ రెండు పరీక్షలు అధిగమించి క్రికెట్‌లో ఫైనల్‌కు చేరినట్లు వచ్చిన లబ్ధిదారుడుకి ఇళ్లు మంజూరైనట్లు ధృవీకరణ పత్రం తీసుకొని దొరవారిసత్రం హౌసింగ్ కార్యాలయానికి వెళ్తే చాలు..ఖారు బిల్లులు మంజూరు చేయాలంటే లబ్ధిదారులు ఎంతో కొంత ముటా చెప్పాల్సిందే. అలా చేయనిదే బిల్లులు మంజూరు కావడం లేదు. మంజూరు చేసిన లబ్ధిదారు నుంచి బ్యాంకు ఖాతాలో నగదు జమ కావాలంటే అదృష్టం మీద ఆధారపడి వుంటుందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకు లావాదే వీలు సక్రమంగా లేనిచో ఆ అకౌంట్‌లు స్థంభించి పోవడంతో లబ్ధిదారుల బాధలు వర్ణనాతీతంగా వుంది. బ్యాంకులలో అవినీతి లేకపోయినా, పక్కా గృహాల లబ్ధిదారులను బ్యాంకు అధికారులు సానుకూలంగా సమాధానం చెప్పడంలేదని వాపోయారు. సిమెంటు కొరకు బజారుకు వెళితే రూ.300ల నుంచి రూ.400ల వరకు వుంది. ఒక బస్తాకు ఇంత ధర వుంటే ఇంటి నిర్మాణానికి సుమారు 120 నుంచి 200 బస్తాలవరకు అవసరముంది. ఇది అంతయూ ఒక ఎత్తు అయితే, బేల్దార్లు, మేస్త్రీలకు, సాయంత్రం 5 గంటలకు వారి కూలీ డబ్బులు నవ్వుతూ ఖచ్చితంగా ఇవ్వాలి. లేదంటే మరుసటి రోజు రారు. నేడు పక్కా గృహాలు కట్టే లబ్ధిదారులకు అప్పులు పెద్దగా ఎవరూ ఇవ్వడంలేదు. ఎక్కడ చూసినా కరువే. దీంతో ఈ పక్కా గృహాలు ఇందిరమ్మ పథకం నుంచి ఎన్టీఆర్ భరోసా పక్కా గృహాలు తదితర పేర్లతో మారుస్తుండినా, ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పేద కుటుంబాలవారు ఇంకా నిరుపేదలుగానే మారుతున్నారు. ఈ మండలం సొంత ఇంటి కల నిజంగానే కలగానే వుంది. ప్రస్తుతం ఒక ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం లక్షా 80 వేలు ఇస్తున్నామని ప్రకటించినా, ఆ మొత్తాన్ని పూర్తిగా లబ్ధిపొందినవారు ఒక్కరూ కనిపించడంలేదు. ప్రభుత్వమే అధికంగా నిధులు కేటాయించి ఒక ప్రణాళికాబద్ధంగా స్వయంగా నిర్మిస్తే తప్ప పేదల గృహాలు అసంపూర్తిగానే వుండనున్నాయి.

# జన్మభూమి- మావూరును విజయవంతం చేయండి

## - ఎంపీడీఓ శివయ్య

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31ః రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నాయుడుపేట ఎంపీడీఓ జి.శివయ్య కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమానికి అధికారులు రెంటు టీములుగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

తహసిల్దార్ తోపాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పంచాయతీరాజ్ ఎఇ, నీటిపారుదలశాఖ ఎఇ, గృహనిర్మాణశాఖ ఎఇ, వెటర్నరీ అసిస్టెంటు, ఐసిడిఎస్ సూపర్‌వై జర్, ఉపాధిహామీ ఎపిఓ, ఐకెపి ఎపియం, హెల్త్ సూపర్‌వైజర్ ఒక బృందంగా ఏర్పడి జన్మభూ మి-మావూరు కార్యక్ర మంలో పాల్గొంటారని తెలిపారు. ఈ బృందం జనవరి 2 తిమ్మాజీ కండ్రిగ, జనవరి 3 బీమవరం, జనవరి 4 చిగురు పాడు, జనవరి 5 పుదూరు, జనవరి 6 జువ్వల పాళెం, జనవరి 7 మేనకూరు, జనవరి 8 ద్వారకా ్పురం, జనవరి 9 విన్నమాల, జనవరి 10 కలిపే డు పంచాయతీలలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఎంపీడీఓ, డిప్యూటీ తహసిల్దార్, ఎంఇఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, వ్యవసాయ శాఖ ఎఓ, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఐకెపి సిసి, వైద్యాధికారి గొట్టుప్రోలు బృందం కార్యక్రమంలో పాల్గొంటుంది. ఈ బృందం జనవరి 2 చిలమత్తూరు, జనవరి 3 కూచివాడ, జనవరి 4 కాపులూరు, జనవరి 5 పండ్లూరు, జనవరి 6 మరపల్లి, జనవరి 7 అన్నమేడు, జనవరి 8 అరవ పెరిమిడి, జనవరి 9 పూడేరు, జనవరి 10 గొట్టిప్రోలు పంచాయతీలలో జరిగే జన్మభూమి- మావూరు కార్యక్రమంలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం ఉదయం 10-30 గంటలకు ప్రారంభమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ బృందాలు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31ః నాయుడుపేట పట్టణంలో 2017 చివరి దినం డిసెంబర్ 31కి వీడ్కోలు పలుకుతూ...2018 ఆంగ్ల సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ ప్రజలు, యువతీయువకులు ఆదివారం రాత్రి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత అర్ధరాత్రి 12 గంటల తర్వాత న్యూ ఈయర్ కేక్‌ను కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. పట్టణంలో ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ విగ్రహం పోలీస్ స్టేషన్ ప్రాంతం గాంధీమందిర్ సెంటర్, సిఎస్.తేజ సెంటర్, ప్రభుత్వాసుపత్రి కూడలి, బజారు వీధి కూడ లి తదితర ప్రాంతాల్లో బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ నూతన ఆంగ్ల సంవత్సర స్వాగత వేడుకలు జరుపుకున్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు యువత సంబరాలపై నిఘావుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా యువకులు మద్యం సేవించి నేరాలకు పాల్పడకుండా ముందుగా గమనించి, అట్టివారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. సంబరాల్లో ముందస్తుగా ప్రభుత్వ నిబంధనల మేరకు రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరచివుంచడంతో యువతకు సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపాయి. నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలలో భాగంగా రె స్టారెంట్లు, హోటళ్లు, డాబాలు ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక వినూత్నమైన ఆఫర్లతో ఆహార పదార్ధాలను విక్రయించారు. దీంతో యువత సంబరాలు అంబరాన్నంటాయి. మొదటగా ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆ నిబంధనలను కొట్టిపారేయడంతో ప్రజల్లో సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపే విధంగా వున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31ః నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడలో హిందూస్థాన్ పరిశ్రమలో జరిగిన గ్యాస్ లీక్ ప్రమాద స్థలంను గూడూరు డిఎస్‌పి విఎస్.రాంబాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు పరిశ్రమ యాజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇకపై పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల పట్ల ఎప్పటికప్పుడు భద్రతాపరమైన సలహాలు, సూచనలు యాజమాన్యాలు అందించాలని ఆయన కోరారు. గాయపడిన క్షతగాత్రుల యోగక్షేమాలను యాజమాన్యం నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పరిశ్రమలో ప్రమాదాలు సంభవించిన సమయంలో కార్మికుల రక్షణ నిమిత్తం అంబులెన్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన అన్నారు.

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు ఆయా యాజమాన్యాలు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం మేనకూరు పారిశ్రామికవాడ అంతయూ కలియతిరిగి పరిశ్రమల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిఐ వి.మల్లికార్జునరావు, ఎస్‌ఐ ఎం.రవినాయక్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వున్నారు.

# సత్రం జన్మభూమి షెడ్యూలు

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31ః మండలంలో జనవరి 2 నుంచి 6 రోజులపాటు జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ జరుగనుండడంతో 6 నుంచి 9వ తేదీ వరకు విరామం ప్రకటించారు. ఈ నెల 2 మీజూరు, వేణుంబాకం, నేలపట్టు, మినమలమూడి గ్రామ పంచాయతీలు, 3న కొత్తపల్లి, నెల్లూరు పల్లి. సింగనాల్తూరు, తల్లంపాడు గ్రామాలు, 4న ఆనెపూడి, తనియాలి, పూలతోట, కల్లూరు, 5న నెలబల్లి, మోదుగులపాళెం, ఉచ్చూరు, శ్రీధర్‌మల్లి, 10న పోలిరెడ్డిపాళెం, తొగరాముడి, అక్కరపాక, వెదురుపట్టు గ్రామాలు, 11న బూదూరు, ఏకొల్లు పంచాయతీలు. ఈ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. రోజుకు నాలుగు టీముల ద్వారా జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఒక్కొక్క టీమ్‌కు తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ వసంతమ్మ, ఎండిఓ చంద్రశేఖర్, పంచాయతీ అధికారి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి.

# జనవరి 6 నుంచి డిసిసిఎ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ః స్థానిక బిసి కాలనీ క్రీడా మైదానంలో జనవరి 6 నుంచి డిసిసిఎ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిసిసిఎ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా రూ.12,116లు, రన్నర్స్‌కు రూ.8,116లు నగదు బహుమతి కలదన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (ఫైనల్‌కు మాత్రమే) ఇస్తామన్నారు. రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి జనవరి 5 లోగా జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెం.8977801143 లకు సంప్రదించాలని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల ప్రార్థనలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31ః మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో తెలుగు బాప్టిస్టు చర్చిలో ఆదివారం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మాదిరిగా మనం పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలని, దేవుని యందు భయభక్తులు కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు నుండి బి. చిన్నయ్య మాట్లాడుతూ ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సంఘస్తులందరూ కలసి కేక్ కట్‌చేసుకుని న్యూ ఈయర్ శుభాకాంక్షలు ఘనంగా తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్.శ్యామ్‌సన్, బి.గురవయ్య, ఎస్.బాబు, ఎస్.ఇజ్రాయిల్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅచ్చిమాంబ పేరంటాళ్లకు ఘనంగా పూజలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31ః మర్రిపాడు మండల పరిధిలోని తొంగూరు మాలిచేలలో వెలసియున్న శ్రీ అచ్చిమాంబ పేరంటాళ్లు అమ్మవారికి ఆదివారం ఆలయ పూజారి వెంకటేశ్వర్లు అమ్మవారికి పసుపు, కుంకుమలను అర్పించారు. కొన్ని గ్రామాలైన అనంతపురం, తాటిపత్రి, వింజమూరు, దుత్తలూరు, ఆత్మకూరు, పలు గ్రామాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారికి పొంగళ్లు పొంగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాలు అందరికీ పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మోదేపల్లి అచ్చయ్యానాయుడు, మోదేపల్లి శివరామయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 5న మెగా టాలెంట్ టెస్ట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ః శ్రీ వివేకానంద యువజన సంఘం, ఆర్‌కె. ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మండలంలోని చాకలికొండలో జనవరి 5న నియోజకవర్గ స్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు సి.మాల్యాద్రి ఆదివారం తెలిపారు. 6 నుంచి 10 తరగతులకు సంబంధించిన సిలబస్, కరెంట్‌లపై జికెలో 100 ప్రశ్నలకు ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కేవలం ప్రభుత్వ జిల్లా పరిషత్,మోడల్, కెజివివి, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు బృందంగా ఈ పరీక్షలో పాల్గొనవచ్చునన్నారు.

ప్రతిభ చాటిన వారికి మొదటి బహుమతిగా రూ.5,116లు, రెండవ బహుమతిగా రూ.3,116లు, మూడవ బహుమ తిగా 2,116లు అందజేస్తామన్నారు. కావున ఉపాధ్యాయులు ప్రతి పాఠ శాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలన్నారు.

# తహశీల్దార్ కార్యాలయమా.... మజాకా...!

- చక్రం తిప్పిన చిరుద్యోగి డబ్బుకొట్టు... పట్టాపట్టు..
- ట్రాన్స్‌ఫర్ అయిపోయిన తహశీల్దార్ చేతివాటం
- ఆందోళన చెందిన చేనేత కార్మికులు
- రాత్రికి రాత్రే పట్టాలు సిద్ధం చేసిన రెవెన్యూ యంత్రాంగం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయమా... మజాకా...! అన్న చందంగా ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వైనం ఇలా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు నివాస స్థలం ఇవ్వమంటే ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన తహశీల్దార్ నిర్వాకం ఇలా ఉంది. ప్రభుత్వ విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఒంటిమిట్ట విలేకరులందరికీ ముకుందాశ్రమం వద్ద ఇంటి స్థలాలు ఇవ్వమని కోరారు.

అయితే అందుకు విరుద్ధంగా బదిలీ అయిన తహశీల్దార్ ఈ రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ చిరు ఉద్యోగి చక్రం తిప్పి ముడుపులు తీసుకుని కొత్తమాధవరం గ్రామ పంచాయితీలోని పంచాయితీ కార్యాలయం నందు 2 సెంట్లు లెక్కన నలుగురికి పట్టాలిచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. ఇది తెలుసుకున్న పాత్రికేయ మిత్రులు, కొత్త మాధవరం చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ స్థలం ఎన్నో ఏళ్ళ నుంచి మాజీ మంత్రి స్వర్గీయ బండారు రత్నసభాపతి చేనేత కార్మికులపై అభిమానంతో 36 సెంట్ల స్థలాన్ని చేనేత కార్మికుల అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగింది. అయితే నేడు రెవెన్యూ అధికారులు ఒక రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ఒక చిరుద్యోగి గతంలో పాత్రికేయుని పనిచేసి, అతని సహాయంతో చిరుద్యోగం పొందిన రెవెన్యూ చిరుద్యోగి రెవెన్యూ యంత్రాంగాన్ని మోసం చేసి అతను కూడా కొత్త మాధవరంలో పట్టా ఇస్తారనే ఉద్దేశ్యంతో ఈ తతంగం నడిపినట్లు చేనేత కార్మికుల ఆరోపణ. చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి ఎలా పట్టాలిస్తారంటూ మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు చింతగింజల సుబ్రమణ్యం, సీనియర్ తెలుగు దేశం నాయకుడు నామాల వెంకట సుబ్బయ్య ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న చేనేత కార్మికులు చరవాణిలో రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్యకు, శాసన సభ్యుడు మేడా మల్లికార్జున రెడ్డి వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే హుటా హుటిన ఒంటిమిట్ట హరిత హోటల్‌కు రావడం, అక్కడ చేనేత కార్మికులంతా ఇదేం పద్ధతి, ఎవరో పెద్దాయన ఇచ్చిన స్థలంలో కొందరు విలేకరులు పాత్రికేయ ముసుగులో కబ్జా చేయడం దారుణమని ఎమ్మెల్యేకు చెప్పగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి తన చరవాణితో ఆర్‌డీఓతో ఇది పద్ధతి కాదని, ఆ 36 సెంట్లు చేనేత కార్మికుల పిల్లల అభివృద్ధి కోసం ఆట స్థలాల కోసం స్థలాన్ని మీరు ఎలా పాత్రికేయులకు ఇస్తారు, ఇస్తే అందరికీ ఒకే చోట ఇవ్వాలి, ఇది దుర్మార్గమైన చర్యని తీవ్రంగా ఖండించడం జరిగింది. స్పందించిన ఆర్‌డీఓ తహశీల్దార్ శిరీషకు ఫోన్ చేసి వెంటనే ఆ పట్టాలను రద్దు చేయమని చెప్పడం జరిగింది. అనంతరం చేనేత కార్మికులు పట్టాలను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున చేనేత కార్మికులతో 4వ తేదీన జరిగే జన్మభూమిని బహిష్కరించడంతోపాటు, కడపచెన్నై జాతీయ రహదారిని స్తంభింపజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, బొడిచర్ల కృష్ణయ్య, భోగా శంకరయ్య, కేసీ నారాయణ, చేకూరి బాలకృష్ణ, ఆలూరు ప్రసాద్, బోసంగి అయ్యవారయ్య, మాజీ ఎంపీటీసీ బొడిసెల ఈశ్వరయ్య, తెలుగు దేశం నాయకుడు శ్రీహరి, అలాగే ఆలూరి నరసింహులు, పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## దేవాలయానికి మైక్ సెట్టు విరాళం



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31:స్థానిక గ్రామిక నగర్‌లో వున్న దేవాలయానికి పట్టణ టీడీపీ నాయకులు ఆదివారం మైక్ సెట్టు విరాళంగా అందజేశారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో గ్రామిక నగర్‌లో పర్యటించిన టీడీపీ నాయకులకు దేవాలయానికి మైక్ సెట్టు అవసరమని కాలనీవాసులు తెలిపారన్నారు. అందుకుగాను రూ.8 వేలతో మైక్‌సెట్టును కొనుగోలుచేసి విరాళంగా ఇచ్చామన్నారు. గ్రామిక్ నగర్ ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటామని మల్లికార్జున నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు సుందరరామిరెడ్డి, శోభన్‌బాబు, నరసప్పనాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31:పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఉదయం పట్టణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ నాయకులు దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం దినకర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూనియర్ ఎన్టీఆర్ ఫోటో కలిగిన క్యాలెండర్‌ను జిల్లాలో అన్నిచోట్ల పంపిణీ చేస్తామన్నారు. పట్టణానికి చెందిన ఎన్టీఆర్ అభిమానులు వారి సొంత నిధులతో క్యాలెండర్లు ముద్రించి పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జు నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, మస్తాన్‌నాయుడు, గిరీష్, అభిమానులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తాం

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31:నాయుడుపేట సర్కిల్ పరిధిలో 2018 నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తామని సిఐ మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం ఆయన నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో గ్రామాల్లో పోలీసులు పర్యటించి నేరాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయా పోలీస్ స్టేషన్‌లకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులకు ప్రజలు సహకరించి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయుడుపేట ఎస్ఐ ఎం.రవినాయక్ వున్నారు.

## ట్రాక్టర్ ఢీ: గేదె మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : మండలంలోని కేకే వడ్డిపల్లె వద్ద పెనగలూరు మండలం నుండి చిట్వేలి మండలానికి ఇసుక తోలుకుని వచ్చి మరళ పెనగలూరుకు వెళ్తుండగా ట్రాక్టర్ వడ్డిపల్లె నుండి మేత కొరకు గేదెను తోలుకుని పోతుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రాయని వెంకటమ్మరాయని కొండమ్మ ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించడం జరిగిందని, ప్రమాదానికి కారకుడైన ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : పట్టణంలోని స్థానిక కుమ్మర వీధిలో నాయినీ లక్ష్మీదేవి (18) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సై డాక్టర్ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.... ఓబులవారిపల్లి మండలం, కటికంవారిపల్లెకు చెందిన రామక్క కుమార్తె నాయినీ లక్ష్మీదేవిని చిట్వేలి మండలం, కుమ్మరవీధికి చెందిన నాయినీ సుబ్రమణ్యం కుమారుడు నాయినీ వెంకటేష్‌కు ఇచ్చి 2 సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగింది. ఇటీవల నాయినీ లక్ష్మీదేవి 4 నెలల క్రితం మగ బిడ్డను ప్రసవించి మూడు నెలల పాటు తల్లి ఇంట్లో ఉండి గత 20 రోజుల క్రితం అత్తవారి ఇంటికి రావడం జరిగింది. అయితే శనివారం రాత్రి వారి మధ్య ఘర్షణ జరిగిందో, ఏమో తెలియదు కానీ మృతురాలి భర్త వెంకటేష్ మాత్రం ఉరి వేసుకుని చనిపోయిందని చెప్పడం జరిగింది. అయితే మృతురాలి తల్లి నా కూతురిని అత్తమామలు సుబ్రమణ్యం, సుబ్బమ్మ, బావ శివ, తోడికోడలు శివ కుమారి, భర్త వెంకటేష్ అయిదుగురూ కలిసి చంపి, ఉరివేసుకుందని నాటకం ఆడుతున్నారని ఆరోపించడం జరిగింది. నేరస్తుడు వెంకటేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సంఘటనా స్థలాన్ని రాజంపేట డిఎస్పీ సందర్శించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## నూతన సంవత్సరం ప్రజలకు మేలు కలిగించాలి



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : 2018 నూతన సంవత్సరం రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని ప్రజలందరికీ మేలు జరగాలని బిషప్ డాక్టర్ ఫిలిప్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కువైట్‌లోని ఎన్ఆర్‌టీ కో ఆర్డినేటర్ షేక్ రహమతుల్లా యేసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో బిషప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను తినిపించారు. ఈ సందర్భంగా బిషప్ ప్రసంగిస్తూ కువైట్‌లో ఉన్న ప్రతి భారతీయుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకూడదని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరమ్మ, విజయమ్మ, నగర మైనార్టీ ప్రముఖులు బుకారీ సాహెబ్, రాయల్ కరీముల్లా, నాసర్, కరీం బాబ, ఆరీఫ్ పాల్గొన్నారు.

## నియంతృత్వ ప్రభుత్వాలకు విద్యార్థులే ప్రతిపక్షం కావాలి

- విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వమే అందించాలి
- విద్యార్థి పోరాటాలతోనే ఉక్కు పరిశ్రమ సాధ్యం
- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్




కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : దేశంలో, రాష్ట్రంలో మోడీ, బాబుల నియంతృత్వ పాలనకు విద్యార్థులే ప్రతిపక్షమై ఎన్నికల హామీలకు కడప ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమించి సాధించుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ ఏపీ రాష్ట్ర 47వ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో జరిగాయని, మొదటి రోజు ప్రదర్శన, బహిరంగ సభ, రెండవ రోజు, మూడవ రోజు ప్రతినిధుల సభ జరిగిందని, ఈ మహాసభలకు 13 జిల్లా ప్రతినిధులు హాజరయ్యారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు విద్య, వైద్యం, పారిశ్రామిక నిరుద్యోగం, వ్యవసాయ రంగాలపై చర్చించడం జరిగిందన్నారు. దేశంలో బిజేపీ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. సంవత్సరానికి కోటా ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన నల్లధనం వెలికితీత లాంటివి నెరవేర్చకపోగా ప్రశ్నించేవారిపై దాడులు చేస్తుందన్నారు. బిజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి సంఘ పరివాహక శక్తులు కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టడం గోరక్షక దళాల పేరుతో దళితులు, మైనార్టీలు, ఆదివాసీయులపై దాడులు చేయడం, చంపడం జరుగుతుంద న్నారు. అంతేకాకుండా రచయితలు, మేధావులు, హేతువాదులు, జర్నలిస్టులపై దాడులు చేసి చంపడం జరుగుతుందన్నారు. మతోన్మాద దాడులను ఎఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాలకులు ఉక్కు పరిశ్రమ ఎప్పుడు నిర్మిస్తారో, ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.అంకుశం, జిల్లా ఉపాధ్యక్షులు ఇ.శరత్, నగర అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట మండలం మర్లపల్లి నుంచి రాత్రి వేళల్లో ఇసుక అక్రమంగా తరలించే ట్రాక్టర్‌ను శనివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మర్లపల్లి గ్రామం నుంచి తరచుగా కొన్ని ట్రాక్టర్లు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామస్తులు ఈ విషయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం రాత్రి కాపుకాసి గ్రామస్తుల సహకారంతో అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





**ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు**
**– ఎస్ఐ రవినాయక్**

ప్రభుత్వం ప్రజల అవసరాల నిమిత్తం నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళెం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసిందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అవసరమైన ఇసుకను ఇక్కడి నుంచే తీసుకెళ్లాలి. మరుగుదొడ్ల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యదర్శి లేక గృహనిర్మాణశాఖ ఎఇ ఇచ్చిన అనుమతి పత్రంతో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలన్నారు. రాత్రి వేళల్లో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుకను తరలిస్తే, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# దొరకని దొరవారిసత్రం ఉపాధిహామీ పనుల అవినీతి బాగోతం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: మండలంలోని తెలియని అవినీతి అంటే టక్కుమని గుర్తుకొచ్చేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామ పథకం. పేర్లు చాలా పొడవుగా వున్నా, అవినీతి ఇంకా పొడవుగా వుంది. మండలంలో 22 గ్రామ పంచాయతీలు వున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పనులు 80 వున్నాయి. కూలీలకు జ్ఞాపకార్థం 11,501 వున్నాయి. కూలీల సంఖ్య 15,895 మందిగా పని కల్పించి వున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు 421. గత ఆర్థిక సంవ త్సరానికి ఖర్చు చేసిన నిధులు రూ.6,11,80,000లు. ఇది ఇలావుంటే 2011వ సంవత్సరం నుంచి నేటి వరకు చనిపోయినవారి పేరున కూడా జాబ్‌కార్డులు సృష్టించి రూ.30 లక్షల వరకు నిధులు స్వాహా అయ్యాయనడం అతిశయోక్తి కాదు. కల్లూరు, పూలతోట మిట్ట, సూరపు అగ్రహారం, కారికాడు, ఉచ్చూరు, తుంగమడుగు, నెలబల్లి, తనియాలి, శ్రీధరమల్లి గ్రామాలలో ఈ అవినీతి రాకెట్ దారుణంగా జరిగిపోయింది. అధికంగా పోస్టాఫీసుల ద్వారా కూలీలకు డబ్బులు ఇచ్చే సమయంలో ఈ అవినీతి దారుణంగా జరిగిపోయింది.

**సామాజిక తనిఖీలవారికి కూడా మామూలు**

సాధారణంగా ఒక అవినీతిపై తనిఖీలు నిందితులకు తెలియకుండా అధికారులు వస్తారు. ఇక్కడ విరుద్ధంగా వుంటే గ్రామీణ ఉపాధి పథకంలో పలానావారు తనిఖీల చేస్తారని ఎండిఓ కార్యాలయానికి వర్తమానం వస్తుంది. ఇంకేముంది.. ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలకు వచ్చి కూలీలకు శిక్షణ ఇస్తారు. తనిఖీకి వచ్చేవారిని ఇలా మేనేజ్ చేయండని భరోసా ఇస్తారు. ఆపై మిగతా తతంగం తాము చూసుకుంటామని భరోసా ఇస్తారు. దీంతో ఎన్ని తనిఖీలు జరిగినా, ఇంతవరకు ఒకరిపైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలలు ఎలా వున్నా ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాత్రం బాగా ఆర్థికంగా పెరిగారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

# మండలంలో రాజకీయ వేడి

- పోటీలు పడుతున్న తెలుగు తమ్ముళ్ళు
- చేజారిపోకుండా వైసీపీ తంటాలు

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ :మండల రాజకీయం వేడిపుట్టిస్తోంది. అందరిలో ఆసక్తిని నింపుతుంది. తెలుగు తమ్ముళ్ళు గ్రూపులుగా విడిపోయారు. ఆదిపత్యం మాది, కాదు మాదీ అంటూ చెప్పుకొస్తున్నారు. దీంతో అందరి దృష్టి మండల రాజకీయంపై పడింది. ఏమి జరుగుతుందో ఏమో అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో నియోజకవర్గంలోనే చెన్నూరు రాజకీయం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జిల్లాలో చెన్నూరు మండలం, తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. 2004, 2009 ఎన్నికల సమయంలో కూడా మండలంలో తెలుగు దేశం పార్టీ తన పట్టు నిలుపుకుంది. కాగా ఇప్పుడు తెలుగు దేశం పార్టీలోనే చిన్నపాటి ముసలం పుట్టింది. తెలుగు తమ్ముళ్ళు వర్గాలుగా విడిపోయి గ్రూపులు కడుతున్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్సీ వర్గంగా, మరొకరు మాజీ ఎమ్మెల్యే వర్గంగా విడిపోయారు. పార్టీ ఒకటే అయినా తమ మాటకు విలువ ఉన్న చోట, తమను గౌరవించే చోట ఉండాలనుకుంటూ మండల నేతలు వర్గీయులుగా విడిపోయారు. కాగా ఈ వర్గాల్లోకి తమ పార్టీ వర్గీయులు ఎక్కడ పోతారోనని వైసీపీ నేతలు అందరికీ ఫోన్ చేసుకుంటూ వెళ్లవద్దని చెప్పుకుంటున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఏ పంచాయితీలో చూసినా, ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతూ ఉంది. 2014 ఎన్నికల తరువాత మండలంలోని తెలుగు దేశం పార్టీలో క్రమేపీ లుకలుకలు మొదలయ్యాయి. కలిసి కట్టుగా పనిచేసిన తెలుగు తమ్ముళ్ళు బయటికి అనకపోయినా మాటల తూటాలు పేలుస్తున్నారు. తమ గుంపులను, తమ వర్గాన్ని చెదిరిపోనివ్వకుండా ఎవరి ప్రయత్నాలు వారు బలంగా చేస్తున్నారు. దీంతో పై స్థాయి నేతలు సైతం ఎవరు నా వారో, ఎవరు పక్కవారో తెలుసుకోలేక తలలు పట్టుకుంటున్నారు. అందరూ ఒకే పార్టీ తెలుగు దేశం వారే. ఈ సమస్య ఎక్కడ మొదలైందంటూ పార్టీలోని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నేడు మాజీ ఎమ్మెల్యే కమలాపురం మండల కేంద్రంలో ఇస్తున్న విందుకు మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ళు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్న విషయమై గత 10 రోజులుగా అందరి నోట ఇదే చర్చ జరుగుతుంది. పైగా 2 రోజుల క్రితం ఆ మాజీ ఎమ్మెల్యే 2019లో తెలుగు దేశం పార్టీ టికెట్ ఇస్తే పోటీకి సిద్ధమని, పార్టీకి పూర్వ వైభవం తెస్తానని చెప్పడం కూడా చర్చగా మారింది. కాగా అదే డిన్నర్‌కు 2009 ఆ మాజీ ఎమ్మెల్యే గెలుపుకోసం పనిచేసి ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు కూడా ఎక్కువ సంఖ్యలోనే వెళ్లనున్న విషయం తెలియడంతో వైసీపీ వర్గీయుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే నియోజకవర్గ నేతలు తన వర్గీయులు పట్టుజారిపోకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే ఫోన్‌ల ద్వారా బుజ్జగింపులు కూడా చేస్తున్నారు. ఇప్పటి వరకూ మండలంలో వైసీపీ టిడిపి వర్గాలే ఉండగా మూడో వర్గంగా టిడిపిలోనే తయారు కావడం ఆ వర్గానికి ప్రస్తుత వైసీపీ వర్గీయులు కూడా తోడవ్వడంతో మూడో వర్గం కూడా బలాన్ని పెంచుకుని రాబోయే ఎన్నికల్లో పోటీకి ముందుండేలా మారుతుంది. మండలంలో ఇకపై మూడువర్గాలు రాజకీయాన్ని నడిపించే స్థితికి వచ్చాయి.

## 6న పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 6వ తేదీన శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షనర్లకు తమ కార్యాయలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి తెలిపారు. సుశీల నేత్రాలయ మెటర్నిటీ హాస్పిటల్ కర్నూలు వారిచే వారి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొంటారన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు తమ హెల్త్ కార్డు తప్పక తీసుకుని పాత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న పెన్షనర్ల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9490032502 అనే నెంబరును సంప్రదించాలన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ : జాతీయ రహదారిపై శేషయ్యగారిపల్లె వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని శేషయ్యగారిపల్లెకు చెందిన తాడిగొట్ల నారాయణ (70) తమలపాకు తోటలోకి కూలీ పనికి వెళ్లేవాడు. ఆదివారం తెల్లవారుజామున పనికి వెళ్లేందుకు రోడ్డుపైకి వచ్చిన ఆయనను మైదుకూరుకు వైపునకు వెళ్లే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కారు ఢీకొంది. దీంతో నారాయణ ఆ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. జాతీయ రహదారిలో శేషయ్యగారిపల్లె ప్రాంతంలో వేసిన వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రమాదం జరిగిందని, దీపాలు వెలిగి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కనీస వేతనం పెంపులో నిర్లక్ష్యం తగదు

యర్రగుంట్ల డిసెంబర్ 30 మనం న్యూస్ : కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యవ వైఖరి అవలంభించడం తగదని హెచ్‌యంఎస్ జిల్లా అధ్యక్షులు వి.సుబ్బిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నేతాజీ పాఠశాల ఆవరణంలో ఆదివారం కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల జీవో నెంబరు 11 కాలపరిమితి 5 సంవత్సరాలు గడచి 9 నెలలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం జీవోను సవరించి కొత్త జీవో విడుదల చేయకపోవడం దారుణమన్నారు. జీవోను సవరించడంలో 9 నెలలు ఆలస్యం అవ్వడం వల్ల ప్రతి కార్మికుడు ఇప్పటికే రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోవడం జరిగిందన్నారు. వేతనాలు పెంపుదలలో యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదల మీద అనేక సార్లు కార్మిక శాఖా మంత్రి పితాని సత్యానారాయణ, కార్మిక కమీషనర్‌ను కూడా కలిసి విన్నవించినప్పటికీ స్పందన లేదన్నారు. యర్రగుంట్ల ఐసీఎల్ యూనియన్ నాయకులు యంవి సుబ్బారెడ్డి, రాంబాబు, కనకరాజు, రంగయ్య మాట్లాడుతూ రెండు దఫాలు కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. కార్మిక నాయకుడు గంగిరెడ్డి, శంకర్, నరసింహులు, సుబ్బయ్య, యంవి రమణ, సిద్దేశ్వర్ రెడ్డి, రమసుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళీకృష్ణ, విశ్వనాథ రెడ్డి, కేవీ కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న గౌడ సంఘం వివాహ పరిచయ వేదిక

**జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు**



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : జనవరి 7వ తేదీన కడప నగరంలోని మద్రాసు రోడ్డులో వున్న రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు గౌడ్ ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన వివాహ పరిచయ వేదికతో పాటుగా మా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం ఎంపీ, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కొనకల్ల నారాయణ, కల్లుగీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ ఛైర్మెన్ తాతా జయప్రకాష్ నారాయణ హాజరవుతున్నారన్నారు. ఆ రోజున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని గౌడ సంఘం ప్రజలందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు రవిశంకర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ జి.శ్రీనివాసులు, యూత్ సెక్రటరీ కె.జగదీష్‌గౌడ్, ఆర్.మునిరత్నం, బీసీ వెంకట సుబ్బయ్య, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ సమావేశంలో రసాభాస


క్లబ్ ఆవరణంలో వాగద్వాదంతో గుంపు గూడిన మెంబర్లు

ఆలూరు, డిసెంబరు,31. మనంన్యూస్ః ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ వివాదం రోజురోజుకు చిలికిచిలికి గాలి వాన అయినట్టు ఉంది. క్లబ్ లో పాలకవర్గ మెంబర్‌లుగా ఉన్న రొక్కప్ప, మహ్మమ్మద్‌లు గతంలో పాలకులుగా పనిచేసిన వారు వేలలో మెక్కారని జిల్లా అధికారులకు విన్నవించారు. దీనిపై ఏడాది చివరి రోజైన ఆదివారం క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో మరో వర్గం క్లబ్ కార్యక్రమాలకు అడ్డంగా మారుతున్న ఇద్దరిని తొలగించాలని తీర్మాణం పెట్టారు. దీంతో ఇరు వర్గాలు కొద్దిసేపు వాదోపవాదాలు చేసుకున్నారు. ఆలూరు పోలీసులు వచ్చి సభ్యులు వాగ్వాదం చేసుకుంటన్న వారిని బయటికి పంపించారు. గత 15 రోజుల క్రితం క్లబ్ రిజిస్ట్రేషన్‌ను రెన్యువల్ చేయించి తిరిగి మూత పడిన క్లబ్‌ను తెరపించారు. గతంలో ఇలాగే మెంబర్లు రెండు వర్గాలుగా చీలి వాగ్వాదాలు చేసుకోవడంతో క్లబ్‌ను సిఐ గౌస్ మూతవేయించి తాళాలు వే యించారు. తిరిగి క్లబ్ మెంబర్లు పోలీసు వారికి విన్నవించుకోవడంతో క్లబ్‌ను తిరిగి ప్రారంబించారు. కాని మళ్లీ మెంబర్లు తమపని తాము చేస్తామన్నట్లుగా ఆదివారం సమావేశంలో ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు వాదోపవాదాలు చేసుకున్నారు. అయితే చాలా మంది ఆలూరు పట్టణ మహిళలు తమ భర్తలు దుర్వసనాలకు అలవాటుపడి సంసారాన్ని పాడుచేసుకుంటన్నారని క్లబ్‌ను మూసివేయించాలని ప్రజా సంఘాల నాయకులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. క్లబ్ లో అనుమతి లేని కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం. కాని క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేసినప్పుడల్లా వాగ్వాదాలు చేసుకోవడం పోలీసులు రంగంలోకి దిగి సర్దిచెప్పడం ఆనవాయితీగా మారింది. ఎప్పటిలాగే ఏడాది చివరి రోజు 2017 చివరి రోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలని క్లబ్‌లో డిన్నర్ ఏర్పాటు చేశారు. అంతకుముందుగా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలోనే సభ్యులు వాదోపవాదాలు చేసుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ గారు మరియు సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని పాలకవర్గ కార్యవర్గ సభ్యులు రొక్కప్ప, మహమ్మద్‌లు కోరారు. మూడు నెలలు అవుతున్నా క్లబ్ లెక్కలు చూపడం లేదని వారు ఆరోపించారు. చాలా సన్నకారి వ్యాపారస్థులు దీనిలో సభ్యత్వం తీసుకొని వారిని జూదానికి బానిసలుగా తయారు చేస్తున్నారని వారు అన్నారు. కావున క్లబ్ కు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.

# పులి దాడిలో ఆవు మృతి



మహానంది, డిసెంబర్31,మనంన్యూస్ : మేత కోసం వెళ్లి పులి దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన నల్లమలలో చోటు చేసుకుంది.

మహానంది ఎం సి ఫారంలో ని పసు పరిశోధనా కేంద్రానికి చెందిన ఆవులు నిత్యం మేత కోసం సమీపం లోని నల్లమలలో కి వెళ్లి రావడం జరుగుతుంది. ఇటీవలే మేత కోసం వెళ్లిన ఆవుల మందలోనుండి ఒక ఆవు అడవీ ప్రాంతంలో తప్పి పోయింది. ఆదివారంఆవుల కాపరులు, స్థానికులు అడవీ ప్రాంతంలో గాలించగా ఆవు కలేభరం కనపడటంతో పరిశోధనా కేంద్రం అధికారులకు సమాచారం అందించారు.

# బధిర బాలలకు
# నిత్యావసర వస్తువుల కిట్స్ పంపిణీ



నంద్యాల( క్రైం), డిసెంబర్ 31,మనంన్యూస్ :నంద్యాలది వ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అయ్యలూరి మెట్ట లో ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాల విద్యార్థులు 150 మందికి నిత్యావసర వస్తువుల కిట్స్ లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ ఎవిఆర్ ప్రసాద్, కౌన్సిలర్ శివశంకర్ ల సౌజన్యంతో పంపిణీ చేసినట్లు దివ్యాంగుల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ తెలిపారు . ఈ కార్యక్రమంలో లయన్స్ వైస్ గవర్నర్ ఎవిఆర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంఘం తరపున బధిర బాలలకు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఈకానుకలు అందజేశామన్నారు. ఈ బాలల అభివృద్ధికి అన్ని రకాల సహకారం అందిస్తామని చెప్పారు. ఎవిఆర్ ప్రసాద్ మాట్లాడు తూ దివ్యాంగుల సంక్షేమానికి నూతన ఏడాది లో లయన్స్ క్లబ్ ల తరపున రాయలసీమ జిల్లాల్లో ప్రత్యేక సేవా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బైసాని రమేష్, కోశాధికారి సందీప్, సభ్యుడు పరమేశ్వర రెడ్డి, నవజీవన్ పాఠశాల నిర్వాహకులు సిస్టర్ ఆల్ఫోన్సా, రాజశేఖర్, రాయపురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

ఆలూరు డిసెంబర్,31. మనం న్యూస్ : ఆలూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆలూరు వైకాపా ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడు,మాజీఇంచార్జి వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజలు తెలిపారు. మనం న్యూస్‌తో మాట్లాడుతూ గత ఏడా దిలాగే ఈ ఏడాది కూడా ఆలూరు ప్రజలు సకల సంతోషాలతో ఆరోగ్యంగా ఉండేలా ఆదేవుడిని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. పంటలు సంవృద్ధిగా పండాలని ఆలూరు నియోజ కవర్గం సిరి సంపదలతో కళకళలాడాలని వారు కోరారు. అలాగే జనవరి మొదటి తారీకులాగే నియోజ కవర్గ ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని వారు కోరారు.